తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

హైదరాబాద్ | సంపుటి : 5 | సంచిక : 310 | ఎడిటర్ - డా. బి. అనిల్ కుమార్ | శనివారం 23.05.2026 | పేజీలు : 12 | వెల : 6/-

కిడ్నీ మార్పిడిలో నిమ్స్ రికార్డు

- వైద్యులను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి

- కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సల్లో నిమ్స్ ఘనత
- 2000 ఆపరేషన్లు పూర్తి చేసి దేశంలో మూడో స్థానంలో నిలిచిన ఆసుపత్రి
- వైద్య బృందాన్ని ప్రత్యేకంగా అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి
- 95 శాతం ఆపరేషన్లు ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా నిర్వహించడం విశేషం
- దక్షిణ భారత దేశంలో కిడ్నీ మార్పిడులలో నిమ్స్ మొదటి స్థానం

విజేత, హైదరాబాద్, మే 22 : హైదరాబాద్ నగరంలోని నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) యూరాలజీ విభాగం వైద్య చరిత్రలో అరుదైన మైలురాయిని అందుకుంది. ఇప్పటివరకు 2,000 కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేసి రికార్డు సృష్టించింది. ఈ చారిత్రక ఘనతను సాధించిన నిమ్స్ వైద్య బృందాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఘనతతో నిమ్స్ ఆసుపత్రి.. కిడ్నీ మార్పిడులలో దక్షిణ భారతదేశంలో మొదటి స్థానంలో, దేశవ్యాప్తంగా మూడో స్థానంలో నిలిచింది. దేశంలో గుజరాత్‌లోని ఐకేడీఆర్‌సీ ప్రథమ స్థానంలో, లూధియానా క్రిస్టియన్ మెడికల్ కాలేజీ ద్వితీయ స్థానంలో ఉన్నాయి. నిమ్స్‌లో జరిగిన ఈ 2,000 ఆపరేషన్లలో 1,900 మంది (95 శాతం) రాజీవ్ ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఉచితంగా కిడ్నీ మార్పిడి చేయించుకోవడం గమనార్హం. గడిచిన మూడు సంవత్సరాల నాలుగు నెలల కాలంలోనే నిమ్స్ వైద్యులు 500 కిడ్నీ మార్పిడులు పూర్తి చేశారు. కిడ్నీ బాధితులకు విశేష సేవలు అందిస్తూ, వారి పాలిట వరంగా నిలుస్తున్న నిమ్స్ వైద్య బృందానికి ముఖ్యమంత్రి ప్రశంసలు తెలిపారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ పేదలకు అత్యాధునిక వైద్యాన్ని అందించడంలో నిమ్స్ ఆదర్శంగా నిలుస్తోందని ఆయన కొనియాడారు.

మహిళా సంఘాలకు రుణాలపై భట్టివిక్రమార్క శుభవార్త

వడ్డీలేని రుణాలను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతామన్న భట్టివిక్రమార్క

సంక్షేమ పథకాలు, ఆర్థిక స్వావలంబన, ఫ్యూచర్ సిటీ నిర్మాణం వంటి వాటికి ప్రాధాన్యత

వ్యవసాయ రంగంలో లక్ష్యాలను మించి రుణాలు ఇస్తున్నాయని బ్యాంకులకు కితాబు

విజేత, హైదరాబాద్, మే 22 : మహిళా స్వయం సహాయక సంఘాలకు ఇచ్చే వడ్డీలేని రుణాలను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచనున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క చెప్పారు. ప్రజాభవన్‌లో 49వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మల్లుభట్టి విక్రమార్క మాట్లాడుతూ, సంక్షేమ పథకాలు, ఆర్థిక స్వావలంబన, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, మహిళా సాధికారత, మూసీ పునరుజ్జీవనం వంటి అంశాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని అన్నారు. వ్యవసాయ రంగానికి సంబంధించి లక్ష్యాలను మించి బ్యాంకులు రుణాలు ఇస్తున్నాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు. పారిశ్రామిక రంగంలో దేశంలోనే అత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి అన్నారు. ఈ క్రమంలో సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు, మహిళలు, దళిత, గిరిజన, యువ పారిశ్రామికవేత్తలకు రుణాల పంపిణీపై బ్యాంకులు మరింత దృష్టి పెట్టాలని అన్నారు.

బండి భగీరథ్ అరెస్టు విషయంలో రేవంత్ రెడ్డి అలా, బండి సంజయ్ ఇలా

- కేటీఆర్ విమర్శలు

బండి సంజయ్ లొంగుబాటు అంటే, రేవంత్ రెడ్డి అరెస్టు అంటున్నారని ఆగ్రహం

ఇద్దరు తోడు దొంగలు కలిసి డ్రామాలు ఆడుతున్నారని విమర్శ

రేవంత్ రెడ్డికి హైట్ మాత్రమే తక్కువ కాదు.. బుర్ర కూడా తక్కువ అని ఎద్దేవా

2

భూమే లేకుండా కోట్లు పండించారు...

- సంపన్నుల బండారం బట్టబయలు!

విజేత, హైదరాబాద్, మే 22 : మన దేశంలో కొందరు 'రైతులు' అసలు భూమితో పని లేకుండానే కోట్లకు కోట్లు పండిస్తున్నారు! విషయం హాస్యంగా అనిపించినా, ఇది కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) గుర్తించిన వేల కోట్ల రూపాయల పన్ను ఎగవేతకు సంబంధించిన తీవ్రమైన అంశం. భూమే లేకుండా వ్యవసాయ ఆదాయంపై పన్ను మినహాయింపులు పొందుతున్న పలువురు ధనవంతులను సీబీడీటీ గుర్తించింది. సీబీడీటీకి చెందిన డేటా అనాలిసిస్ విభాగం... 'సాక్షం' ప్రాజెక్ట్ కింద ఈ దర్యాప్తు చేపట్టింది. 2020-21 నుంచి 2022-23 ఆర్థిక సంవత్సరాల మధ్య ఫైల్ చేసిన రిటర్నులను విశ్లేషించగా, కేవలం 310 కేసుల్లో భారీ మోసం వెలుగు చూసింది. ఈ కేసుల్లో వ్యక్తులు రూ.50 లక్షల నుంచి రూ.400 కోట్ల వరకు వ్యవసాయ ఆదాయం చూపించి పన్ను మినహాయింపు పొందారు. దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు దాదాపు రూ.2,038 కోట్ల నష్టం వాటిల్లినట్లు అధికారులు అంచనా వేశారు. ఈ 'భూమిలేని ధనిక రైతులు' పన్ను ఎగవేతకు అనేక మార్గాలను అనుసరించినట్లు సీబీడీటీ గుర్తించింది. కొందరు తమ అక్రమ ఆదాయాన్ని (నల్లధనాన్ని) వ్యవసాయ ఆదాయంగా చూపించి తెల్లధనంగా మార్చుకున్నారు. మరికొందరు దెవల పర్లకు భూమిని అమ్మగా వచ్చిన లాభాలను ....

2

19 ప్లాట్లు, 2 ఎకరాల్లో ఫామ్ హౌస్

- మేడ్చల్ డిప్యూటీ కలెక్టర్ వంశీమోహన్ అరెస్టు

విజేత, హైదరాబాద్, మే 22 : మేడ్చల్ మల్కాజ్‌గిరి డిప్యూటీ కలెక్టర్ వంశీమోహన్‌ను ఏసీబీ అరెస్టు చేసింది. ఈరోజు ఉదయం నుంచి ఆయన కార్యాలయం సహా మరో 11 ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. బంధువులు, స్నేహితుల ఇళ్లలో సోదాలు జరిగాయి. ఈ సోదాల్లో వంశీమోహన్‌కు సంబంధించిన భారీగా ఆస్తులను గుర్తించారు. వనస్థలిపురం, మణికొండ, మజీద్‌కొండ ప్రాంతాల్లో రూ.4.46 కోట్ల విలువైన 19 ఓపెన్ ప్లాట్లు, రూ.1.2 కోట్ల విలువైన 3 ఇళ్లను గుర్తించారు. ఇబ్రహీంపట్నం పరిధిలోని నారపల్లి వద్ద 2 ఎకరాల్లో ఫామ్ హౌస్ ఉన్నట్లు గుర్తించారు. శేరిలింగంపల్లి, ఇతర ప్రాంతాల్లో వంశీమోహన్ ఆర్డీవోగా పనిచేశారు. ఆర్డీవోగా పని చేసిన సమయంలో పెద్ద ఎత్తున ప్రభుత్వ భూములను సొంతం చేసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. అబ్దుల్లాపూర్‌మెట్, పిగ్లీపురంలో ఎనిమిది ఎకరాలు ఆక్రమించినట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి. భూములను తొలుత తన మామ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించి ఆ తర్వాత రియల్టర్లకు ధారాదత్తం చేసినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో ఒక రియల్టర్ నుంచి పది ప్లాట్లను గిఫ్ట్ డీడ్ చేయించుకున్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో ఏసీబీ అధికారులు ఆయనను అరెస్టు చేశారు.

బండి భగీరథ్ పోక్సో కేసు.. కస్టడీ పిటిషన్ విచారణ వాయిదా

- మైనర్ బాలికపై లైంగిక వేధింపుల కేసు
- విచారణ కోసం భగీరథ్ ను కస్టడీకి ఇవ్వాలని పోలీసుల పిటిషన్

విజేత, హైదరాబాద్, మే 22 : మైనర్ బాలికపై లైంగిక వేధింపుల కేసులో రిమాండ్‌లో ఉన్న బండి భగీరథ్ కస్టడీ పిటిషన్‌పై మల్కాజ్‌గిరి పోక్సో ప్రత్యేక కోర్టులో విచారణ వాయిదా పడింది. కేసు దర్యాప్తులో మరిన్ని వివరాలు సేకరించేందుకు భగీరథ్‌ను తమ కస్టడీకి ఇవ్వాలని పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌పై తదుపరి విచారణను న్యాయస్థానం ఈ నెల 26వ తేదీకి వాయిదా వేసింది. ఒక మైనర్ బాలికను లైంగికంగా వేధించడంతో పాటు, ఆమె ఫొటోలను సోషల్ మీడియాలో పెడతానని బెదిరించినట్లు భగీరథ్‌పై ఫిర్యాదు అందింది. బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి ఆయన్ను అరెస్ట్ చేశారు. ఈనెల 26న కోర్టు పోలీసుల కస్టడీకి అనుమతి ఇస్తుందా లేదా అనేది తేలనుంది.

బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తాం

: హరీశ్ రావు

2

బండి భగీరథ్ అరెస్టు విషయంలో రేవంత్ రెడ్డి అలా, బండి సంజయ్ ఇలా - కేటీఆర్ విమర్శలు

మొదటిపేజీ తరువాయి..

విజేత, హైదరాబాద్, మే 22 : బండి భగీరథ్ లొంగిపోయాడని కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ చెబితే, పోలీసులే అరెస్టు చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆయన లొంగుబాటు అంటే, ఈయన అరెస్టు అని చెప్పడం విడ్డూరమని అన్నారు. ఇద్దరు తోడు దొంగలని, వారు కలిసి డ్రామాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డికి హైట్ ఒక్కటే తక్కువ అనుకున్నానని, కానీ బుర్ర కూడా తక్కువేనని ఎద్దేవా చేశారు. బండి భగీరథ్‌కు ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నాలు చేశారని, కానీ హైకోర్టులో అనుకూలంగా తీర్పు రాలేదని కేటీఆర్ తెలిపారు. ఒక అమ్మాయికి అన్యాయం జరిగితే ఆ అమ్మాయి వివరాలు బయటపెట్టింది బీజేపీవారే అన్నారు. పేట్ బషీరాబాద్‌లో 15 మందిపై కేసులు నమోదయ్యాయని, వారంతా బీజేపీవారే అన్నారు. టీవల ప్రధాని నరేంద్రమోదీ తెలంగాణ పర్యటనకు వచ్చి చావు కబురు చల్లగా చెప్పారని విమర్శించారు. రైతులు యూరియా ఉపయోగించడం తక్కువ చేయాలని, ప్రజలు బంగారం కొనుగోలు తగ్గించాలని చెప్పారని గుర్తు చేశారు. ఇప్పటికే కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నంత కాలం వచ్చే సీజన్‌లో కూడా రైతులకు ఇబ్బంది తప్పదని అన్నారు. రాష్ట్రంలో గన్నీ బ్యాగులు దొరకడం లేదు కానీ గన్‌లు మాత్రం బాగా దొరుకుతున్నాయని కేటీఆర్ విమర్శించారు.

బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తాం - హరీశ్ రావు

మొదటిపేజీ తరువాయి..

విజేత, హైదరాబాద్, మే 22 : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్ట్‌పై బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న ఆయన అక్కడ జరిగిన ఓ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని ప్రకటించారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

భూములను రైతులకు ఇచ్చేయాలి

గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన 'ఫార్మా సిటీ'ని మళ్లీ పునరుద్ధరిస్తామని హరీశ్ తెలిపారు. ఫార్మా సిటీ కోసం తాము 16 వేల ఎకరాల భూసేకరణ చేశామన్నారు. దానికి కేంద్ర పర్యావరణ శాఖ నుంచి అన్ని క్లియరెన్సులు కూడా వచ్చాయని వెల్లడించారు. ఏ ఉద్దేశంతోనైతే రైతుల దగ్గర నుంచి భూములు తీసుకున్నామో దానికి భిన్నంగా భూమిని వేరే అవసరాల కోసం వాడితే ఆ ల్యాండ్‌ను తిరిగి రైతులకే ఇచ్చేయాలని చట్టం చెబుతోందని తెలిపారు. ఫార్మా సిటీని రద్దు చేసి వేరే ప్రాజెక్ట్ పెడితే చట్ట ప్రకారం ఆ భూములను రైతులకు వెనక్కి ఇచ్చేయాల్సి ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ పేరుతో కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోందని విమర్శించారు.

కోర్టులో ప్రభుత్వం అబద్ధాలు

ఫార్మా సిటీని రద్దు చేయడం లేదని రేవంత్ సర్కార్ హైకోర్టులో కేసు విచారణ సందర్భంగా అబద్ధాలు చెప్పిందని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఓవైపు కోర్టుకు ఫార్మా సిటీ కొనసాగిస్తామని చెబుతూనే మరోవైపు ఫ్యూచర్ సిటీ అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామాలు ఆడుతోందని మండిపడ్డారు. ఫార్మా సిటీ ద్వారా లక్షలాది మంది యువతకు ఉద్యోగావకాశాలు వస్తాయని చట్ట ప్రకారం దాన్నే కొనసాగించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

హైదరాబాద్‌లో వాటర్ ట్యాంకర్లకు అధిక డిమాండ్.. నిల్వ కోసం ముందస్తు బుకింగ్!

విజేత, హైదరాబాద్, మే 22 : హైదరాబాద్ నగరంలో ప్రజలు అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. అధిక ఉష్ణోగ్రతకు తోడు ఉక్కపోతతో అల్లాడిపోతున్నారు. భానుడి భగభగ కారణంగా నగరంలో తాగునీటి వినియోగం రోజురోజుకు పెరుగుతోంది. దీంతో జలమండలి నీళ్ల ట్యాంకులకు కూడా డిమాండ్ భారీగా పెరిగింది. చాలా ప్రాంతాల్లో వాటర్ ట్యాంకులను ముందస్తుగా బుక్ చేసుకుంటున్నారు. నగరంలో మే నెల మొదటి 20 రోజుల్లో సుమారు 2.60 లక్షల ట్యాంకర్ల నీటిని సరఫరా చేసినట్లు జలమండలి తెలిపింది. ప్రస్తుతం వారం రోజులుగా రోజుకు సగటున 12 వేలకు పైగా ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. సాధారణంగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెలలో ఎక్కువ ట్యాంకర్లకు డిమాండ్ ఉండేది. మే నెలలో కాస్త తగ్గేది. కానీ ఈసారి ఇందుకు భిన్నంగా మే నెలలో ఎక్కువ ట్యాంకుల కోసం బుక్ చేసుకున్నారు. గత సంవత్సరం మే నెలలో మొదటి 20 రోజుల్లో 1.69 లక్షల నీటి ట్యాంకర్లకు డిమాండ్ ఉండగా, ఈసారి 2.60 లక్షల ట్యాంకర్లతో నీటి సరఫరా జరిగింది. వర్షాలు పడి, వాతావరణం కాస్త చల్లబడేవరకు నీటి ట్యాంకర్ల బుకింగ్ ఇదేవిధంగా ఉండవచ్చని భావిస్తున్నారు. గత మూడేళ్లను పరిశీలిస్తే 2024 మే 20వ తేదీ నాటికి 1,18,191 ట్యాంకర్లు, 2025 అదే కాలంలో 1,69,347 ట్యాంకర్లు నీటిని సరఫరా జరింది. పెట్రోల్, డీజిల్ కొరత ఆందోళనలు తలెత్తినప్పుడు వాహనదారులు బంకుల వద్ద క్యూకట్టి

ముందస్తుగా భద్రపరుచుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఇటీవల గ్యాస్ సిలిండర్ కొరత భయాలతోనూ ప్రజలు గ్యాస్ కోసం వేగంగా బుకింగ్ చేసి, ఇంట్లో భద్రపరుచుకున్నారు. అదనపు గ్యాస్ సిలిండర్ కోసం బుక్ చేయడంతో అవసరమైన వారికి దొరకకుండా పోయింది. ఇప్పుడు ఇదే కోవలో హైదరాబాద్‌లో నీటిని కూడా ముందస్తుగా బుకింగ్ చేసి భద్రపరుచుకుంటున్నారు. కొంతమంది అవసరం లేకపోయినా ట్యాంకర్లను బుక్ చేసుకుని నీటిని నిల్వ చేసుకుంటున్నారు. గత రెండేళ్లతో పోలిస్తే ఈ ఏడాది నీటి కొరత, ట్యాంకర్ల బుకింగ్‌లో అత్యధికస్థాయికి చేరుకున్నాయి.

రంగారెడ్డి జిల్లా ప్రత్యేక పోక్సో ఫాస్ట్ ట్రాక్ కోర్టు రికార్డు

- **రెండేళ్లలో 150 కేసుల్లో నిందితులకు శిక్షలు**
- **బాధితులకు పునరావాసం కోసం రూ.3 కోట్ల వరకు నష్టపరిహారం**
- **బాధితులకు పరిహారం త్వరిత గతిన అందేలా న్యాయ సేవాధికార సంస్థకు ఆదేశాలు**

విజేత, హైదరాబాద్, మే 22 : రంగారెడ్డి జిల్లా ప్రత్యేక పోక్సో ఫాస్ట్ ట్రాక్ కోర్టు సరికొత్త రికార్డును సృష్టించింది. చిన్నారులపై జరిగిన 150 లైంగిక వేధింపుల కేసుల్లో నిందితులకు శిక్షలు విధించింది. కేవలం రెండేళ్ల వ్యవధిలోనే వారికి శిక్షలు విధించడం గమనార్హం. పోక్సో చట్టం-2012 కింద నమోదవుతున్న కేసులను త్వరితగతిన విచారించేందుకు ప్రత్యేక పోక్సో ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేశారు. గత రెండేళ్లుగా ఈ ఫాస్ట్ ట్రాక్ కోర్టులో కేసుల విచారణలో వేగం పెరిగింది. పోక్సో కేసుల్లో బాధితులకు త్వరితగతిన న్యాయం జరగడంతో శిక్షలు, జరిమానాలు కూడా విధిస్తున్నారు. బాధితుల పునరావాసం కోసం అన్ని కేసుల్లో కలిపి దాదాపు రూ.3 కోట్లకు పైగా నష్టపరిహారాన్ని మంజూరు చేశారు. ఈ పరిహారం కూడా బాధితులకు త్వరగా అందేలా జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేస్తోంది. రంగారెడ్డి జిల్లా ప్రత్యేక పోక్సో ఫాస్ట్ ట్రాక్ కోర్టు గత రెండేళ్ల కేసులను పరిశీలిస్తే, 10 కేసుల్లో నిందితులకు తుదిశ్వాస విడిచే వరకు శిక్షపడగా, 15 కేసుల్లో యావజ్జీవ శిక్షలు ఖరారయ్యాయి. మరో 35 కేసుల్లో ఇరవై ఏళ్ల కారాగార శిక్ష, 17 కేసుల్లో 14 ఏళ్ళ కారాగార శిక్ష విధించింది. ఏడేళ్లు, ఐదేళ్ళు, మూడేళ్ళు, రెండేళ్లు, ఏడాది జైలు శిక్షలు పడిన కేసులు కూడా ఉన్నాయి.

భూమే లేకుండా కోట్లు పండించారు... - సంపన్నుల బండారం బట్టబయలు!

మొదటిపేజీ తరువాయి.. వ్యవసాయ ఆదాయంగా చూపించారు. చాలా తక్కువ భూమి ఉన్నప్పటికీ, అసాధ్యమైన స్థాయిలో ఆదాయం వచ్చినట్లు లెక్కలు చూపించారు. ఈ మోసాలను నిరూపించేందుకు అధికారులు శాటిలైట్ మ్యాపులను కూడా ఉపయోగించారు. ప్రస్తుతం ఈ 310 మంది పన్ను చెల్లింపుదారులకు నోటీసులు జారీ చేసి, తమ రిటర్నులను సవరించుకుని సరైన పన్ను చెల్లించాలని సీబీడీటీ ఆదేశిస్తోంది. భవిష్యత్తులో శాటిలైట్ చిత్రాల ద్వారా పొలాల్లో పండుతున్న పంటలను కూడా పర్యవేక్షించి, క్లెయిమ్‌ల వాస్తవికతను నిర్ధారించుకోనున్నట్లు అధికారులు తెలిపారు. అయితే, ఈ చర్యలు నిజమైన చిన్న, సన్నకారు రైతులను ఉద్దేశించినవి కాదని, కేవలం భారీ మొత్తంలో తప్పుడు క్లెయిమ్‌లు చేసి పన్నులు ఎగ్గొడుతున్న 'పెద్ద చేపలనే' లక్ష్యంగా చేసుకున్నామని అధికారులు వివరించారు.

తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి రాజీనామా



@@@

I would like to thank the Government of Telangana for giving me the opportunity to serve as the Chairperson of the Telangana Education Commission.

As we have completed the task of submitting a comprehensive report on education with recommendations, I am submitting my resignation to the post of Chairperson, Telangana Education Commission.

Yours sincerely

(Akunuri Murali, IAS retd)

విజేత, హైదరాబాద్, మే 22 : తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్ పదవికి ఆకునూరి మురళి రాజీనామా చేశారు. ఆయన పదవీకాలం మరో నాలుగు నెలలు ఉంది. కానీ ఆయన ముందుగానే రాజీనామా చేయడం గమనార్హం. ఈ మేరకు ఆయన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి రాజీనామా పత్రాన్ని పంపించారు. తనకు ఇచ్చిన బాధ్యతను పూర్తి చేశానని ఆయన తన రాజీనామా పత్రంలో పేర్కొన్నారు. తనకు అప్పగించిన బాధ్యత పూర్తి కావడంతో రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థ బలోపేతం, సంస్కరణల కోసం ప్రభుత్వం విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేసి, దానికి ఛైర్మన్‌గా ఆకునూరి మురళిని నియమించింది. అయితే పదవీ కాలం ముగియడానికి నాలుగు నెలల ముందుగానే ఆయన అకస్మాత్తుగా రాజీనామా చేయడం గమనార్హం.

ఘోరం.. నలుగురు మహిళలను వేటాడి చంపిన పులి!

విజేత, మహారాష్ట్ర, మే 22 : మహారాష్ట్రలోని చంద్రపుర్ జిల్లాలో ఘోరం జరిగింది. అడవికి వెళ్లిన నలుగురు మహిళలపై పులి దాడి చేసి ప్రాణాలు తీసింది. గంజేవాహి అటవీ ప్రాంతంలో శుక్రవారం ఉదయం జరిగిన ఈ ఘటనతో చుట్టుపక్క గ్రామాల ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. చంద్రపుర్ జిల్లా సిందేవహి తాలుకా పరిధిలోని గ్రామీణ ప్రజలు ప్రతిరోజూ ఉదయాన్నే అడవికి వెళ్లడం అలవాటు. అక్కడ దొరికే ఎండిపోయిన బీడీ ఆకులను ఏరుకుని జీవనం సాగిస్తుంటారు. శుక్రవారం ఉదయం కూడా గంజేవాహి ప్రాంతానికి చెందిన కొందరు మహిళలు అడవిలోకి వెళ్లారు. ఉదయం 8 గంటల సమయంలో వీరంతా ఆకులు ఏరుకోవడంలో నిమగ్నమై ఉండగా పులి ఒక్కసారిగా వీరిపై దాడి చేసింది. మహిళలు గమనించే లోపే పులి వారిపై భయంకరంగా విరుచుకుపడింది. ప్రత్యక్ష సాక్షులు చెప్పిన దాని ప్రకారం.. మహిళలకు కనీసం తప్పించుకునే లేదా కేకలు వేసే అవకాశం కూడా ఇవ్వకుండా వేటాడింది. దీంతో తీవ్ర గాయాలైన నలుగురు మహిళలు ఘటనా స్థలంలోనే చనిపోయారు. ఈ ఘోర ప్రమాదం జరిగిన వెంటనే అటవీ ప్రాంతం చుట్టుపక్క ఉన్న గ్రామాల్లో తీవ్ర కలకలం రేగింది. సమాచారం అందుకున్న ఫారెస్ట్ రేంజ్ అధికారి అంజలీ సాయంకర్ తన సిబ్బందితో కలిసి వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. అయితే ఒకేసారి నలుగురు మహిళలు పులి దాడిలో బలికావడంతో అటవీ శాఖ నిర్లక్ష్యంపై గ్రామీణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పులిని వెంటనే బంధించాలని డిమాండ్ చేస్తున్నారు.

30 నిమిషాల్లో రోడ్‌సైడ్ సహాయం అందించే వినూత్న హామీ

- ‘సర్వీస్ అష్యూర్’ అనే కొత్త సేవను అందుబాటులోకి తీసుకొచ్చిన ఐసిఐసిఐ లొంబార్డ్
- ఐసిఐసిఐ లొంబార్డ్ సంస్థ తన ‘సర్వీస్ అష్యూర్’ విధానాన్ని కేవలం క్లెయిమ్ సేవలకే పరిమితం చేయకుండా, ఇప్పుడు రోడ్‌సైడ్ వాహన బ్రేక్‌డౌన్ సేవల వరకూ విస్తరించింది.
- ప్రస్తుతం ఎనిమిది మెట్రో నగరాల్లో 30 నిమిషాల్లో సహాయం అందించే సేవను అందిస్తోంది.

విజేత, ముంబై : భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ జనరల్ ఇన్సూరెన్స్ సంస్థల్లో ఒకటైన ఐసిఐసిఐ లొంబార్డ్, శుక్రవారం తన ‘ఐఎల్ స్మార్ట్ అసిస్ట్’ (రోడ్‌సైడ్ అసిస్టెన్స్) సేవలో భాగంగా ‘సర్వీస్ అష్యూర్’ అనే కొత్త హామీ సేవను ప్రారంభించినట్లు ప్రకటించింది. పరిశ్రమలోనే తొలి సారిగా ప్రవేశపెట్టిన రోడ్‌సైడ్ సహాయ హామీలలో ఒకటైన ఈ ‘సర్వీస్ అష్యూర్’ సేవ కింద, వాహనం మార్గమధ్యంలో నిలిచిపోవడం లేదా ప్రమాదానికి గురికావడం జరిగినప్పుడు, ఎనిమిది మెట్రో నగరాల్లోని ప్రైవేట్ కార్ కస్టమర్ల వద్దకు 30 నిమిషాల్లో చేరుకుంటామని సంస్థ హామీ ఇస్తోంది. ఈ ప్రారంభం సంస్థ 25 సంవత్సరాల మైలురాయిని పురస్కరించుకుని చేపట్టబడింది. అలాగే, మోటార్ బీమాను కేవలం ‘క్లెయిమ్ సేవ’ విభాగం నుంచి ‘సేవా హామీ’ విభాగంగా మార్చే దిశగా సంస్థ చేపట్టిన ప్రయాణంలో ఇది తదుపరి ముఖ్యమైన అడుగుగా నిలుస్తోంది.‘సర్వీస్ అష్యూర్’ సేవ ప్రస్తుతం ముంబై, ఢిల్లీ, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, కోల్‌కతా, పూణె మరియు అహ్మదాబాద్ నగరాల్లో అందుబాటులో ఉంది. వాహనం మార్గమధ్యంలో నిలిచిపోవడం అనేది కార్ యజమాని ఎదుర్కొనే అత్యంత ఒత్తిడిగల పరిస్థితుల్లో ఒకటి. ముఖ్యంగా సహాయం నిజంగా ఎప్పుడు చేరుకుంటుందో తెలియని అనిశ్చితి ఆ పరిస్థితిని మరింత క్లిష్టంగా మారుస్తుంది. భారతదేశంలో రోడ్‌సైడ్ సహాయ సేవలు ఎన్నో సంవత్సరాలుగా అందుబాటులో ఉన్నప్పటికీ, సేవలు చేరుకునే సమయంపై కస్టమర్లకు స్పష్టమైన హామీలు సాధారణంగా ఇవ్వబడలేదు. అయితే, ‘సర్వీస్ అష్యూర్’ ఈ విధానాన్ని మార్చుతోంది. కస్టమర్ అనుభవంలో భాగంగా, స్పష్టమైన, కొలవగలిగే, కస్టమర్‌కు ప్రత్యక్షంగా అర్థమయ్యే సమయ హామీని కేంద్రంగా ఉంచి ఈ సేవను రూపొందించింది. కస్టమర్ వాహనం మార్గమధ్యంలో నిలిచిపోవడం లేదా ప్రమాదానికి గురికావడం జరిగితే, వారు కేవలం ఐసిఐసిఐ లొంబార్డ్ టోల్-ఫ్రీ నంబర్ 1800 2666 కు కాల్ చేస్తే సరిపోతుంది. అనంతరం సంస్థ పాలసీని ధృవీకరించి, వాట్సాప్ ద్వారా కస్టమర్ ఖచ్చితమైన స్థానాన్ని నిర్ధారిస్తుంది. అవసరమైతే శిక్షణ పొందిన టెక్నీషియన్‌ను లేదా టోయింగ్ ట్రక్కును నియమిస్తుంది. ఆ సమయంలో కస్టమర్‌కు టెక్నీషియన్ లేదా డ్రైవర్ వివరాలు పంపించబడతాయి మరియు అప్పుడే 30 నిమిషాల ‘సర్వీస్ అష్యూరెన్స్’ సమయ గడువు ప్రారంభమవుతుంది. ఒకవేళ హామీ ఇచ్చిన సమయానికి సేవ ఆలస్యమైతే, కస్టమర్‌కు ధృవీకరణ కాల్‌తో పాటు ముందుగా నిర్వచించిన ప్రత్యేక సేవా ప్రయోజనాలు అందించబడతాయి. వీటిలో క్లెయిమ్స్ నిపుణుడి నుంచి వ్యక్తిగత సహాయం, వాహనం నిలిచిపోవడానికి గల కారణాన్ని గుర్తించేందుకు వాహన తనిఖీ, కస్టమర్ అత్యవసర సహాయ సేవలు, అలాగే ఫస్ట్-ఎయిడ్ కిట్‌ను తిరిగి నింపే సదుపాయం కూడా ఉంటాయి.‘సర్వీస్ అష్యూర్’ సేవ, ఐసిఐసిఐ లొంబార్డ్ సంస్థ జూన్ 2024లో ప్రారంభించిన ‘స్మార్ట్ సేవర్ ప్లస్’ సేవకు కొనసాగింపుగా వచ్చింది. ఇది పరిశ్రమలోనే తొలిసారిగా ప్రవేశపెట్టిన అదనపు సేవలలో ఒకటి. ఈ పథకం కింద, ఎంపిక చేసిన ప్రాధాన్య భాగస్వామ్య గ్యారేజీలలో ₹50,000 వరకు ఉన్న క్లెయిమ్‌లకు సంబంధించి, వాహన మరమ్మతులను ఐదు రోజుల్లో పూర్తి చేస్తామని సంస్థ హామీ ఇచ్చింది. అలాగే, ఆ ఎంపిక చేసిన ప్రాధాన్య భాగస్వామ్య గ్యారేజీలలో నిర్వహించిన మరమ్మతుల పనితన నాణ్యతపై 24 నెలలు లేదా 10,000 కిలోమీటర్లు, ఇందులో ఏది ముందుగా పూర్తవుతుందో ఆ కాలపరిమితి వరకు హామీ కూడా అందిస్తోంది. ఇప్పుడు ‘ఐఎల్ స్మార్ట్ అసిస్ట్ – సర్వీస్ అష్యూర్’ ద్వారా, మరమ్మతుల సమయంలో ఇచ్చిన ఈ హామీ ఆధారిత విధానాన్ని, వాహనం మార్గమధ్యంలో నిలిచిపోయే క్షణం నుంచే కస్టమర్లకు సహాయం అందించే దశకు విస్తరించింది. ఈ రెండు సేవలు కలిపి చూస్తే, మోటార్ బీమా అనుభవాన్ని ఐసిఐసిఐ లొంబార్డ్ సంస్థ పలు సంవత్సరాల వ్యూహాత్మక మార్పుల ద్వారా ఎలా పునర్నిర్మాణం చేస్తోందో స్పష్టమవుతుంది. అంటే, కేవలం క్లెయిమ్ సేవల స్థాయి నుంచి ‘క్లెయిమ్ హామీ’ దిశగా, ఇప్పుడు కస్టమర్ రోడ్డుపై సహాయం అవసరమైన క్షణం నుంచే ప్రారంభమయ్యే ‘హామీ ఆధారిత సేవ’ దిశగా సంస్థ ముందుకు సాగుతోంది.ఈ ప్రారంభంపై స్పందిస్తూ గౌరవ్ అరోరా, ఐసిఐసిఐ లొంబార్డ్ చీఫ్ కమర్షియల్ లైన్స్ మరియు మోటార్ (అండర్‌రైటింగ్ మరియు క్లెయిమ్స్) విభాగాధిపతి మాట్లాడుతూ, “ఒకటిన్నర సంవత్సరం క్రితం ‘స్మార్ట్ సేవర్ ప్లస్’ ద్వారా, కస్టమర్ల కార్ల మరమ్మతులకు మేము తీసుకునే సమయంపై ఒక హామీ ఇచ్చాము. ఇప్పుడు ‘సర్వీస్ అష్యూర్’ ద్వారా, అవసరమైన సమయంలో కస్టమర్ల వద్దకు ఎంత వేగంగా చేరుకుంటామనే విషయంపై మరో హామీ ఇస్తున్నాము. ప్రతి అడుగుతో, మోటార్ బీమా అనేది కేవలం ఎంత మొత్తాన్ని చెల్లిస్తుందనే దానితో కాకుండా, ఎంత వేగంగా, ఎంత నమ్మకంగా సేవలను అందిస్తుందనే దానితో కూడా కొలవబడాలి అనే సరళమైన ఆలోచనకు మరింత దగ్గరవుతున్నాము” అని తెలిపారు.మనీష్ విజ్ – గ్లోబల్ అష్యూర్ (సర్వీస్ అష్యూర్‌కు సేవలందించే సంస్థ) వ్యవస్థాపకులు మాట్లాడుతూ, “వాహనం మార్గమధ్యలో నిలిచిపోతే, డ్రైవర్లు గంటల తరబడి ఆందోళనతో, అనిశ్చితిలో, సహాయం కోసం అంతులేని నిరీక్షణలో చిక్కుకుపోతారు. గ్లోబల్ అష్యూర్ లో, రోడ్డుపై ఇరుక్కుపోయినప్పుడు ప్రతి నిమిషం ఎంత ముఖ్యమో మాకు బాగా తెలుసు. అందుకే దేశంలోని అగ్ర 8 నగరాల్లోని ఐసిఐసిఐ లొంబార్డ్ కస్టమర్లకు మా ‘30 నిమిషాల సర్వీస్ హామీ’ సేవను అందించేందుకు వారితో భాగస్వామ్యం కావడం మాకు ఎంతో ఆనందంగా ఉంది. ఐసిఐసిఐ లొంబార్డ్ యొక్క విశ్వసనీయ బీమా రక్షణను, మా వేగవంతమైన రోడ్‌సైడ్ సహాయం మరియు రియల్-టైమ్ ట్రాకింగ్ సేవలతో కలిపి, కస్టమర్లకు సంపూర్ణ మనశ్శాంతిని అందించడంతో పాటు, రోడ్డుపై కలిగే ఆందోళనను వేగవంతమైన, నమ్మకమైన సహాయంగా మలుస్తున్నాము” అని తెలిపారు.

విశ్వసనీయ పెట్టుబడి పరిష్కారంగా 12 ఏళ్ల వేడుక జరుపుకుంటున్న ఫ్రాంక్లిన్ ఇండియా బ్యాంకింగ్ మరియు పిఎస్‌యు డెట్ ఫండ్

విజేత, ముంబై : ఫ్రాంక్లిన్ ఇండియా బ్యాంకింగ్ మరియు పిఎస్‌యు డెట్ ఫండ్ , తన 12వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటోంది. ఈ విభాగంలో అత్యంత పురాతన పథకాలలో ఒకటిగా నిలిచిన ఈ ఫండ్, స్థిరమైన వృద్ధి మరియు డెట్ మ్యూచువల్ ఫండ్ రంగంలో విశ్వసనీయ పెట్టుబడి పరిష్కారంగా తన స్థానాన్ని మరింత బలపరుచుకున్న సందర్భంగా ఈ వార్షికోత్సవం ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది.అత్యున్నత నాణ్యత గల ఫిక్స్‌డ్ ఇన్‌కమ్ సాధనాలపై దృష్టి సారించిన ఫ్రాంక్లిన్ ఇండియా బ్యాంకింగ్ మరియు పిఎస్‌యు డెట్ ఫండ్ ప్రధానంగా బ్యాంకులు, పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్స్ (పి.ఎస్.యులు), ఆర్థిక సంస్థలు మరియు ఎంపిక చేసిన మునిసిపల్ కార్పొరేషన్లు జారీ చేసే డెట్ సెక్యూరిటీలలో పెట్టుబడులు పెడుతుంది. ఈ వ్యూహం ద్వారా, తక్కువ క్రెడిట్ రిస్క్‌ను కొనసాగిస్తూ, పెట్టుబడిదారులకు మెరుగైన రాబడులను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.“అత్యుత్తమ నాణ్యత గల, తక్కువ క్రెడిట్ రిస్క్ కలిగిన డెట్ ఇన్‌స్ట్రుమెంట్ల పోర్ట్‌ఫోలియో ద్వారా స్థిరమైన ఆదాయాన్ని అందించే పథకంలో, ఏడాది కంటే ఎక్కువ కాలం తమ అదనపు నిధులను పెట్టుబడి పెట్టాలనుకునే ఇన్వెస్టర్లకు ఈ ఫండ్ అనుకూలంగా ఉంటుంది” అని ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ మ్యూచువల్ ఫండ్ కు చెందిన చాందిని గుప్తా అన్నారు.ఫ్రాంక్లిన్ ఇండియా బ్యాంకింగ్ మరియు పిఎస్‌యు డెట్ ఫండ్ ఇన్వెస్టర్లకు అనుకూలమైన పలు ప్రత్యేకతలను అందిస్తోంది. ఇందులో ఎంట్రీ లేదా ఎగ్జిట్ లోడ్ లేకపోవడం వల్ల, ఇది మరింత సౌకర్యవంతమైన పెట్టుబడి ఎంపికగా ఆకర్షణీయంగా నిలుస్తోంది. కనీస పెట్టుబడి మొత్తం రూ.5,000గా నిర్ణయించబడగా, తదుపరి పెట్టుబడులు రూ.1 గుణకారాల్లో పెట్టే అవకాశం ఉండటంతో, విస్తృత శ్రేణి ఇన్వెస్టర్లకు ఇది సులభంగా అందుబాటులో ఉంటుంది.వడ్డీ రేట్ల మారుతున్న కాలచక్రాల మధ్య కూడా స్థిరత్వాన్ని కోరుకునే ఇన్వెస్టర్ల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో, ఫ్రాంక్లిన్ ఇండియా బ్యాంకింగ్ మరియు పిఎస్‌యు డెట్ ఫండ్, ఇటీవలి కాలంలో స్థిరమైన ఆదాయం, మూలధన పరిరక్షణ మరియు నిరంతర పనితీరును లక్ష్యంగా పెట్టుకున్న వారికి ఒక వివేక పూర్వక పెట్టుబడి ఎంపికగా ప్రత్యేకంగా నిలుస్తోంది.

డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

- మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి

విజేత, జవహర్ నగర్ : మేడ్చల్ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జవహర్ నగర్ డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం డప్పింగ్ యార్డ్ ను సందర్శించి డప్పింగ్ యార్డ్ నిర్వహిస్తున్న రాంకీ సంస్థ ప్రతినిదులతో చర్చలు జరిపడం జరిగింది.రోజు వారిగా వచ్చే చెత్త ఎంత శుద్ధీకరణ కోసం ఏలాంటి పద్ధతులు అవలంబిస్తున్నారనీ ప్రజలకు నష్టం జరగకుండా ఉండాలంటే ఏం చేయాలనేదాని మీద అధ్యయనం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, మల్కాజ్గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ మేయర్ కావ్య, మాజీ ప్రజా ప్రతినిధులు, జేఏసీ సభ్యులు, అధికారులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి ప్రకటించిన వేతనాల పెంపులో శాస్త్రీయత లేదు

- పెరిగిన ధరలకనుగుణంగా కనీస వేతనాన్ని 26 వేలకు పెంచి అమలు చేయాలి.
- సిఐటీయూ కీసర మండల కార్యదర్శి బంగారు నర్సింగ్ రావు

విజేత, కీసర : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాల పెంపుదల అశాస్త్రీయంగా ఉందని విమర్శించారు. దాదాపు 14 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత వేతనాలు సవరించడం సానుకూల పరిణామమే అయినప్పటికీ, పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికులు, కార్మిక సంఘాలు చేసిన డిమాండ్లను ప్రభుత్వం పూర్తిగా పక్కనబెట్టడం తీవ్ర అసంతృప్తిని కలిగిస్తోందని అన్నారు. రాష్ట్రంలో కనీస వేతనాలను 3 జోన్లు (మున్సిపల్ కార్పొరేషన్స్, మున్సిపాలిటీలు, గ్రామీణ ప్రాంతాలు) గా విభజించి వేర్వేరుగా ప్రకటించడాన్ని, అలాగే బేసిక్ కరువుభత్యాన్ని (డీఏ) సరిగా పరిగణనలోకి తీసుకోకపోవడాన్ని సిఐటీయూ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని స్పష్టం చేశారు.2020-2021 సంవత్సరం గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కనీస వేతనాల సలహామండలి బోర్డు ఒక అన్‌స్కిల్డ్ కార్మికుడికి రూ. 18,019 కనీస వేతనం ఇవ్వాలని సిఫార్సు చేసిందని, కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దానికి భిన్నంగా నేడు16000 మాత్రమే ప్రకటించడం అన్యాయమన్నారు.పెరిగిన ధరలు, 1948 కనీస వేతనాల చట్టం, డాక్టర్ అక్రోయిడ్ ఫార్ములా మరియు సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం శాస్త్రీయంగా లెక్కిస్తే కనీస వేతనం రూ. 32,000 ఇవ్వాలని కానీ ప్రస్తుత పరిస్థితులలో కార్మికుల ప్రయోజనాల దృష్ట్యా కనీస వేతనాన్ని రూ. 26,000 లుగా నిర్ణయించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రభుత్వం తక్షణమే కార్మిక సంఘాల డిమాండ్లను, సలహామండలి సిఫార్సులను పరిగణనలోకి తీసుకొని ఈ వేతనాల పెంపును సవరించాలని ఆయన డిమాండ్ చేశారు.

విషపూరిత ఫార్మాసిటీకి స్వస్థి చెప్పాం

- ప్రపంచ స్థాయి ఫ్యూచర్ సిటీకి నాందీ పలికాం.
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.
- కలెక్టరేట్ లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమావేశం.

విజేత, ఇబ్రహీంపట్నం : రంగారెడ్డి జిల్లా మనుగడను దెబ్బతీసేలా గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన విషపూరిత ఫార్మాసిటీని రద్దు చేసి, ప్రపంచస్థాయిలో ఈ ప్రాంతాన్ని నిలబెట్టేలా ఫ్యూచర్ సిటీకి నాందీ పలికామని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి సమావేశం శుక్రవారం కొంగరకలాన్ లోని రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో జరిగింది. ఈ సమావేశానికి శాసనమండలిలో చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి, చేవెళ్ల, షాద్ నగర్, కల్వకుర్తి ఎమ్మెల్యేలు ప్రకాశ్ గౌడ్, అరికెపూడి గాంధీ, యాదయ్య, ఈర్లపల్లి శంకర్, కసిరెడ్డి నారాయణరెడ్డి, కార్పొరేషన్ల ఛైర్మన్లు మల్ రెడ్డి రాంరెడ్డి, చల్లా నరసింహారెడ్డితో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు. 99రోజుల ప్రణాళికలో భాగంగా చేపట్టిన కార్యక్రమాల గురించి ఈ సందర్భంగా చర్చించారు. రైతు భరోసా, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, మహాలక్ష్మి , గృహజ్యోతి, పెన్షన్లు తదితర పథకాల అమలు తీరును సమీక్షించారు. వరి పంటకి కల్పిస్తున్న బోనస్ తో 1,464మంది రైతులకు ప్రయోజనం చేకూరినట్లు అధికారులు వివరించారు. లక్షా 5వేల 978 కొత్త రేషన్ కార్డులు అందించినట్లు తెలిపారు. రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పుల పాలు చేసి తమ చేతికి ఇచ్చినా దేశంలో ఎక్కడాలేని విధంగా సంక్షేమ పథకాలను రేవంత్ రెడ్డి సర్కార్ అమలు చేస్తోందని మల్ రెడ్డి రంగారెడ్డి చెప్పారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పూర్తి స్థాయిలో ప్రజలకు అందేలా అధికారులు కృషి చేయాలని ఆయన కోరారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు కలెక్టర్, ఎమ్మెల్యేలు చెక్కులు పంపిణీ చేశారు.

విజేత
వరంగల్
వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి, జనగాం

భూపాలపల్లి నియోజకవర్గం లో వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి - ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

విజేత, జయశంకర్ భూ పాలపల్లి :
భూపాలపల్లి నియోజకవర్గంలో రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం విక్రయించుకునే విధంగా కొనుగోలు ప్రక్రియ ను వేగవంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధికారులను సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ), జిల్లా పౌరసరఫరాల అధికారి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ మరియు సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. జిల్లాలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల పనితీరు, రైతులకు అందుతున్న సౌకర్యాలు, ధాన్యం తరలింపు, మిల్లులకు పంపిణీ తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు.రైతులు ధాన్యం అమ్మకాల విషయంలో ఎటువంటి ఆలస్యం ఎదుర్కోకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన గన్నీ బ్యాగులు, తేమ కొలిచే యంత్రాలు, హమాలీలు మరియు రవాణా సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అలాగే కేంద్రాల్లో పారదర్శకంగా

కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని ఆదేశించారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని తెలిపారు.ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైన పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే

విజేత, చిట్యాల :
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన సిరిపురం కుమారస్వామి అరటి తోట విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా దగ్ధమైంది. అలాగే చల్లగరిగ గ్రామంలో చాడ సమ్మిరెడ్డి పామాయిల్ తోట, చిట్యాల గ్రామంలో బాలవేణి వేణు మిరప పంట అగ్ని ప్రమాదాల్లో దగ్ధమైనాయి. టేకుమట్ల మండలంలోని అంకుషాపురం గ్రామంలో చిత్తిరెడ్డి రమణారెడ్డి పామాయిల్ తోట కూడా అగ్ని ప్రమాదంలో దెబ్బతింది.ఈ ఘటనల్లో నష్టపోయిన రైతుల దగ్ధమైన తోటలు మరియు పంట పొలాలను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సందర్శించి పరిశీలించారు. బాధిత రైతులను పరామర్శించి జరిగిన నష్టంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా దగ్ధమైన పంటలకు సంబంధించి విద్యుత్ శాఖ అధికారులు పూర్తి స్థాయిలో నష్టం అంచనా వేసి రైతులకు తగిన నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే వివిధ అగ్ని ప్రమాదాల్లో దగ్ధమైన పంటలకు ప్రభుత్వం నుంచి కూడా తక్షణ సహాయం మరియు నష్టపరిహారం అందించాలని కోరారు.రైతులు తీవ్రంగా నష్టపోయిన నేపథ్యంలో అధికారులు వెంటనే స్పందించి బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తాం అని ఎమ్మెల్యే తెలిపారు. పంట పొలాల్లో విద్యుత్ లైన్ల నిర్వహణలో నిర్లక్ష్యం ఉండకూడదని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

ముల్కలపల్లి గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో - చెలరేగిన మంటలు

- సమయస్ఫూర్తితో వ్యవహరించి పెద్ద ప్రమాదాన్ని తప్పించిన సర్పంచ్ నాంపల్లి శ్రీవాణి-రమేష్ దంపతులు

విజేత, మొగుళ్ళపల్లి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని ముల్కలపల్లి గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించింది. దీంతో పొలాల్లో ఉన్న పంట వ్యర్థాల వలన మంటలు చెలరేగాయి. గ్రామస్థుల ద్వారా సమాచారాన్ని తెలుసుకున్న సర్పంచ్ నాంపల్లి శ్రీవాణి–రమేష్ దంపతులు సమయస్ఫూర్తితో వ్యవహరించి గ్రామంలో పెను ప్రమాదాన్ని తప్పించారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన పంట పొలాల్లో మంటలు చెలరేగాయని గ్రామస్తులు సర్పంచ్ నాంపల్లి శ్రీవాణి–రమేష్

దంపతులకు సమాచారం అందించగానే వెంటనే గ్రామపంచాయతీ సిబ్బందిని అప్రమత్తం చేసి వాటర్ ట్యాంకర్ ను సంఘటన స్థలానికి వెళ్లి మంటలను అదుపు చేశారు. గ్రామంలో ఎలాంటి ఆస్తి నష్టం గానీ, ప్రాణనష్టం గానీ జరగకుండా జాగ్రత్తగా వ్యవహరించారు. ప్రమాదం జరిగిన ప్రదేశంలో విద్యుత్ మోటార్లు ఉన్నాయని, సకాలంలో స్పందించడం వల్లనే అవి సురక్షితంగా ఉన్నాయని రైతులు గ్రామ సర్పంచ్ నాంపల్లి శ్రీవాణి–రమేష్ దంపతులను అభినందించారు.

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

విజేత, తరిగొప్పుల : మండలంలోని సోముల తండా గ్రామ, వాచ్య తండాలో విద్యుదాఘాతంతో ఎద్దు మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రైతు గుగులోతు తార్చకు చెందిన ఎద్దు శుక్రవారం వ్యవసాయ భూమి వద్ద మేత మేస్తూ ఎవరు లేని సమయంలో బోర్ సర్వీస్వైర్ కు ఉన్న సపోర్టు వైర్ కు విద్యుత్తు ప్రవహించడంతో ప్రమాదవశాత్తు దానికి ఎద్దు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది.దాదాపు రూ.70వేల విలువైన కాడెద్దు మృతి చెందడంతో కళేబరం వద్ద రైతు విలపించాడు. ఎద్దులతోనే వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నానని ప్రభుత్వం తనకు పరిహారం అందజేయాలని బాధిత రైతు కోరారు.

గుర్తుతెలియని వాహనం డీ.. వ్యక్తి మృతి

- విచారణ చేపట్టిన వెంకటాపురం ఎస్ఐ తిరుపతిరావు

విజేత, వెంకటాపురం, నూగురు :
ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని ఆలుబాక గ్రామ శివారులో గుర్తు తెలియని వాహ నం ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందాడు. గురువారం న ఉదయం సుమారు 09:00 గంటల సమయంలో మృతుడైన రేగ పిడుగయ్య (62), వృత్తి: కూలీ, నివాసం: పాలెం గ్రామం, వెంకటాపురం మండలం అను అతడు తన కుటుంబ సభ్యులను చూడటానికి బర్రెబొంద గ్రామానికి వెళ్లినాడు. అనంతరం అదే రోజు అక్కడి నుండి పాలెం గ్రామానికి నడుచుకుంటూ వెళ్ళినాడు. ఆ తర్వాత ఆలుబాక గ్రామ శివారులో వెంకటాపురం వైపు వెళ్లే రోడ్డుపై గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్ర రక్త గాయాలు కావడంతో మృతుడు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిసింది. శుక్రవారం ఉదయం సుమారు 11:00 గంటలకు స్థానికులకు మృతదేహం కనిపించగా కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతుడి కుమార్తె వాసం పార్వతి ఫిర్యాదు మేరకు వెంకటాపురం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాము. ప్రమాదానికి కారణమైన

గుర్తు తెలియని వాహనం మరియు డ్రైవర్‌ను గుర్తించేందుకు చర్యలు కొనసాగుతునయి.

ఎదిరగుట్టల ప్రాంతంలో చిరుత సంచారం

- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ సిబ్బంది హెచ్చరిక

విజేత, వెంకటాపురం, నుగురు : వెంకటాపురం – చర్ల మండల పరిధిలోని ఎదిరగుట్టలు – యాకన్నగూడెం – సుబ్బంపేట ప్రాంతాల సరిహద్దుల్లో చిరుత సంచారం ఉన్నట్లు వచ్చిన సమాచారం నేపథ్యంలో అటవీ శాఖ సిబ్బంది క్షేత్ర స్థాయిలో పరిశీలనలు నిర్వహించగా, చిరుతకు సంబంధించిన అనుమానాస్పద పాదముద్రలు గుర్తించబడ్డాయి. చిరుత సమీప అటవీ ప్రాంతాల వైపు కదులుతున్నట్లు భావిస్తూ వెంకటాపురం – చర్ల అటవీ విభాగం సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు.గ్రామస్థులు అడవి అంచు ప్రాంతాల్లో పశువులు, గొర్రెల మేపుదలను తాత్కాలికంగా నిలిపివేయాలని సూచించబడింది. మహిళలు మరియు పిల్లలు సాయంత్రం, రాత్రి వేళల్లో ఒంటరిగా సంచరించవద్దని విజ్ఞప్తి చేస్తున్నాము.చిరుత కనిపించిన పక్షంలో దానిని హాని చేయకుండా వెంటనే అటవీ శాఖ సిబ్బందికి సమాచారం అందించగలరు. వన్యప్రాణి సంరక్షణ చట్టం, 1972 ప్రకారం ఉల్లంఘనలకు చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. అటవీ శాఖ సిబ్బంది అన్నారు.

పర్మిషన్ లేని స్కూల్లలో అడ్మిషన్ చేయకండి - పీడీఎస్.యూ

విజేత, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి : విద్యార్థుల తల్లిదండ్రులు వచ్చే 2026 27 విద్యా అకాడమీ క్ ఇయర్ లో పిల్లలను,ప్రైవేటు పాఠశాలలో అడ్మిషన్ చేసే ముందు ఆ పాఠశాలకి పర్మిషన్ ఉందా ఉంటే ఆ లెటర్ చూపించమని అడగండి.బస్సులకు పర్మిట్ ఉందా తెలుసుకోండి, అని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడి ఎస్ యు) ఉమ్మడి రంగారెడ్డి జిల్లా,ప్రధాన కార్యదర్శి కానాపురం రాజేష్ అన్నారు,అదేవిధంగా పర్మిట్ పర్మిషన్ డ్రైవింగ్ లైసెన్స్ కావాల్సిన విధంగా లేకుండా బస్సులు నడిపితే ఏదైనా,ప్రమాదం జరిగినప్పుడు పిల్లల ప్రాణాలు పోతే తల్లిదండ్రులకి బాధగా ఉంటుంది. కాబట్టి 2009 విద్య హక్కు చట్టం ప్రకారం కావలసిన అన్ని వసతులు ఉన్నాయా లేవా చూసి తెలుసుకోండి, నర్సరీలో ఉండేది. చిన్న పిల్లలు వాళ్ళు ఆడుకుని అలసిపోయి నిద్ర పోతారు,అలాంటి చిన్నపిల్లలకి చదువు చెప్పడానికి వ్యాపార ఆలోచనలతో ఉన్న కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థలు 40 వేల నుండి 60 వేల వరకు ఫీజులు తీసుకుంటూ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు, ఫీజుల విషయంలో ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాల్లో కల్లబొల్లి మాటలు చెప్పి రకరకాల పేరుతో ఇష్టం వచ్చినట్లు ఫీజులు వసూలు చేస్తున్నారు,విద్యాశాఖ అధికారులు అలాంటి పాఠశాలల గుర్తింపు రద్దుచేసి వాటిపైన చర్యలు తీసుకోవాలి విద్యార్థులను అడ్మిషన్

చేసే ముందు కట్టిన ప్రతి ఫీజు కి రిసిప్ట్ తీసుకోండి, పిల్లలకి మంచి భవిష్యత్తు ఉండాలని మంచి చదువు చదివించాలని ప్రతి తల్లిదండ్రులు కోరుకుంటారు. దీనిని ఆసరాగా చేసుకుని కొంతమంది రాజకీయ నాయకులు విద్యను వ్యాపారంగా మార్చి లక్ష రూపాయల ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులకు కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అనేక రకాల పేర్లతో సీబీఎస్ఈ అని ఇంటర్నేషనల్ స్కూల్ అని కొత్త రకమైనవి పెట్టి అత్యధిక పేదలతో విద్యార్థులను, తల్లిదండ్రులను ఇబ్బంది పెడతారు.పర్మిషన్ లేకుండానే ఆన్లైన్లో అడ్మిషన్లు తీసుకుంటున్న కొన్ని కార్పొరేట్ ప్రైవేట్ స్కూల్స్ జిల్లాల్లో చాలా ఉన్నాయి ప్రతి తల్లిదండ్రి తమ పిల్లల భద్రత కోసం ఆలోచించాల్సిన అవసరం ఉంది.కాబట్టి పర్మిషన్ లేని స్కూలల్లో తమ పిల్లలను అడ్మిషన్ చేయకండి.అని అన్నారు.

ఇరిగేషన్ గేట్వాల్ ఏర్పాటుకు స్థలం బహుకరించిన ఎడెల్లి శ్రీనివాస్ రెడ్డి

విజేత,తరిగొప్పుల : మల్లన్నగండి రిజర్వాయర్ నుంచి లిఫ్ట్ ద్వారా గోదావరి నదీ జలాలను తరలించేందుకు గాను ఏర్పాటు చేస్తున్న పైప్ లైన్ కు తరిగొప్పుల, నర్సాపూర్ గ్రామాల శివారులో గేట్వాల్ నిర్మించేందుకు మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకుడు ఎడెల్లి శ్రీనివాస్ రెడ్డి రెండు గుంటల స్థలాన్ని ఎమ్మెల్యే సమక్షంలో రైతులకు బహూకరించారు. ఈ సందర్భం గా మ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈ గేట్వాల్ ద్వారా నర్సాపూర్ గ్రామంలోని తెట్టెకుండ, తరిగొప్పులకు చెందిన పెద్ద చెరువు, జల్లొల్లకుంట, సొంటెక్కకుంట, కోడి చెరువు, పోతారంలోని చింతలచెరువు, గార్లకుంటకు సాగు నీరు అందుతోందన్నారు.మండలంలోని రైతుల కోసం తన పట్టా భూమిలో గేట్వాల్ ఏర్పాటు చేసుకునేందుకు రెండు గుంటల స్థలాన్ని బహూకరించిన శ్రీనివాస్ రెడ్డిని ఎమ్మెల్యే అభినందించి రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

విజేత
కరీంనగర్
కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

వేములవాడలో ప్రమాదకర మలుపు వద్ద భద్రతా బోర్డుల ఏర్పాటు

విజేత, కరీంనగర్ : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజక వర్గం కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో తరచు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో శుక్రవారం రోజున ప్రమాదకరమలుపు వద్ద భద్రత బోర్డులను ఏర్పాటు చేశారు చందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ సూచనల మేరకు ఎస్సై ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది స్థానిక యువత గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేసిన ఈ బోర్డులను ప్రజలు అభినందించారు సిఐ రవీందర్ వాహనదారులకు అతివేగా నికి దూరంగా ఉండే జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని రోడ్డు భద్రత నియమకాలు పాటించాలని సూచించారు ఈ కార్యక్రమంలో జితేందర్ రెడ్డి ఉప సర్పంచ్ లంబ రాజయాదవ్ యువత ప్రతిని ధులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

ప్రమాదాల నివారణకు కాటమయ్య రక్షణ కిట్లు

విజేత ఇల్లంతకుంట : గీతా కార్మికుల ప్రమాదాల నివారణకు కాటమయ్య రక్షణ కిట్లు ఎంతో ఉపయోగపడతాయని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎక్సైజ్ సీఐ ఎం శ్రీనివాస్ అన్నారు. ఇల్లంతకుంట మండలంలోని రహీంఖాన్ పేట, ఇల్లంతకుంట గీతా కార్మికులకు శుక్రవారం ఆయన కాటమయ్య రక్షణ కిట్లను అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గీతా కార్మికులకు ప్రమాదాల భారీ నుండి కాటమయ్య రక్షణ కిట్లు ఎంతో ఉప యోగపడతాయని ఆయన పేర్కొన్నారు. కాటమయ్య రక్షణ కి ఇట్లు ఏ విధంగా ఉపయోగించాలో గీతా కార్మికులకు శిక్షణ ఇచ్చినట్టు ఆయన తెలిపారు. కాటమయ్య రక్షణ కిట్లు పొందిన గీతా కార్మికులు సద్వినియో గపరచుకొని ప్రమాదాల బారి నుండి కాపాడుకోవాలని సీఐ శ్రీనివాస్ కోరారు. కార్యక్రమంలో ఎస్సై ప్రణీత్ గౌడ్, సంతోష్ ,కోమల, రమేష్ ప్రశాంత్, ఇల్లంతకుంట గౌడ సంఘం అధ్యక్షుడు కొయ్యడ రాజయ్య, రహీంఖాన్ పేట గౌడ సంఘం అధ్యక్షుడు తిరుపతి గౌడ్ ,సంఘ సభ్యులు వెంకటేశం, అంతటి శ్రీనివాస్, ముంజ భాస్కర్ గౌడ్, కొయ్యడ చందు గౌడ్, పరుశరామ్ గౌడ్ ,మల్లేశం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో గాయపడిన చిన్నారికి మెరుగైన వైద్యం ఎంఐఎం వినతి

విజేత కరీంనగర్ ప్రతినిధి : కరీంనగర్ జిల్లా ముకరంపుర లో వీధి కుక్కల దాడిలో గాయపడిన చిన్నారికి మెరుగైన వైద్యం అందించాలని కుటుంబాన్ని ఆదుకోవాలని ఎంఐఎం నాయకులు జిల్లా కలెక్టర్ చిత్రాన్ని ఇస్తాను కలిసి వినతి పత్రం అందజేశారు చిన్నారి కిరాణా దుకాణం నుండి ఇంటికి వస్తున్న గా వీధి కుక్కల దాడి చేసి చేతికి తీవ్ర గాయాలు చేసినట్లు తెలిపారు నగరంలో పెరుగుతున్న వీధి కుక్కల బెడద పై ఆందోళన వ్యక్తం చేసిన నాయకులు కుక్కలను షెల్టర్ జోన్కు తరలించడం యాంటీ రెవిస్ టీకాలు వేయించడం కుటుంబ నియంత్రణ చర్యలు చేపట్టాలని కోరారు పాఠశాలలు ఆస్పత్రుల పరిసరాల నుంచి వీధి కుక్కలను తరలించాలని ప్రభుత్వ ఆసుప త్రిలో యాంటీ డేవిస్ ఇంజక్షన్లు అందుబాటులో ఉంచాలని విజ్ఞప్తి చేశారు.

కరీంనగర్ జిల్లాలోని నేపాలీలపై పోలీసుల నజర్

విజేత కరీంనగర్ ప్రతినిధి : హైదరాబాదులో రిటైర్డ్ ఐపీఎస్ అధికారి సతీమణి హత్య నేపథ్యంలో కరీంనగర్ పోలీసులు అప్రమత్తమ య్యారు కమిషనరేట్ పరిధిలో 1000 మందికి పైగా నేపాలీలు ఉన్నట్లు గుర్తించారు గురువారం జరిగిన క్రైమ్ మీటింగ్లో సిపి గౌస్ కాలం పోలీసులు స్టేషన్ రిజిస్టర్లలో నేపాలీల వివరాలు నమోదు చేయాలని ఎలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు

జగిత్యాల ఎమ్మెల్యే జీవన్ రెడ్డి తీవ్ర విమర్శలు

విజేత కరీంనగర్ ప్రతినిధి : జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ పై మాజీ మంత్రి జీవన్ రెడ్డి తీవ్ర విమర్శలు గుర్తించారు. కేంద్రీయ విద్యాలయం ఇండియా స్కూల్ భూమి కేటాయింపులో కోత విధించడంలో ఎమ్మెల్యే పాత్ర ఏమిటి అని ఆయన ప్రశ్నించారు 20000 రూపాయల కోట్ల విలువైన యంగ్ ఇండియా స్కూల్స్ నిర్మాణ కాంట్రా క్టులను మెగా కృష్ణారెడ్డికి కట్టబెడుతూ స్థానిక కాంట్రాక్టర్లకు అన్యాయం చేస్తున్నారని జీవన్ రెడ్డి ఆరోపించారు.

ఈతకు వెళ్లి ఇద్దరు యువకుల దుర్మరణం

విజేత కరీంనగర్ ప్రతినిధి : సిరిసిల్ల శివారులో ఈతకు వెళ్లి ఇద్దరి యువకులు మృతి చెందారు పట్టణం లోని శాంతినగర్ కు చెందిన హరి చరణ్ గౌడ్(18) చీర్లవంచ ఆర్ అండ్ ఆర్ కాలనీకి చెందిన మణికంఠ 17 లను మిడ్ మానేర్ రామప్ప ఆలయ సమీపంలో ఈతకు వెళ్లారు. ఈత రాకపోవడంతో వారు నీట మునిగి చనిపోయారు సమాచారం అందుకున్న కుటుం బ సభ్యులు అక్కడికి చేరుకొని బోరుణ విలపించారు ఇద్దరూ కలిసి వెళ్లారా లేదా అనే కోణంలో పోలీసులు ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు గజ ఈతగాళ్ల సాయంతో మృతదేహాలను వెలికి తీసి కేసు నమోదు చేశారు ఈ ఘటనతో ఇద్దరు ఇరు గ్రామాల్లో విషాదఛాయలు అలుము కున్నాయి. పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

కరీంనగర్ బడి బస్సులపై రవాణా శాఖ నిఘా

విజేత, కరీం నగర్ ప్రతినిధి : గత ఏడాది ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నివిని పాఠశాలల బస్సు ప్రమాదా లు జరిగి పలువురు విద్యార్థులు గాయపడ్డారు ఈ నేపథ్యంలో జూన్లో బడులు తెరిచే వేల రవాణా శాఖ ఫిట్నెస్ లేని వాహనాలపై కఠిన నిఖా పెట్టింది విద్యా సంస్థలు కమర్షియల్ ఆలోచనలు పక్కనబెట్టి భద్రత ప్రమాణాలు పాటించాలని ఆదేశించింది ఫిట్నెస్ ఇన్సూరెన్స్ లేకుండా ఓవర్ లోడింగ్ చేస్తే వాహనాలను సీజ్ చేసి యజమాన్యాలపై క్రిమినల్ కేసులను నమోదు చేస్తామని హెచ్చరించి.

కరీంనగర్ లో గుర్తు తెలియని వ్యక్తి మృతి

విజేత, కరీంనగర్ : కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి సమీపం లోని ఒక టీ స్టాల్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు రాత్రి టి స్టాల్ ముసివేసిన అనంతరం అతడు అక్కడే నిద్రించడానికి వెళ్ళినట్లు స్థానికులు భావిస్తున్నారు తీవ్రమైన ఎండ వేడిమి కారణంగానే సదరు వ్యక్తి మరణించి ఉంటాడని స్థానికులు పేర్కొన్నారు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు

కేంద్ర ప్రభుత్వ వైఖరిపై సుడా చైర్మన్ తీవ్ర విమర్శలు

విజేత కరీంనగర్ ప్రతినిధి : పెట్రోల్ డీజిల్ ధరలను నిరంతరం పెంచుతూ సామాన్య ప్రజల నడ్డి విరుగోడుతున్నారని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్రెడ్డి కేంద్ర ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు ధరల పెరుగుదలతో నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని కాకున్నాయని దీని ప్రభావం నేరుగా పేద మరియు మద్దతురగతి కుటుంబాలపై పడుతోందని ఆయన పేర్కొన్నారు అలాగే దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీటి పరీక్ష పత్రం లీక్ ఘటన మోదీ సర్కార్ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు పరీక్షాల నిర్వహణ వైఫల్యానికి పారదర్శకత లేకపోవడం భద్రతా లోపాల వల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందన్నారు బిజెపి నేతలు మాటల గారడీతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు కరీంనగర్ జిల్లా కరీంనగర్ హుజూరాబాద్ అడిషనల్ ఇన్పో కేంద్ర ప్రభుత్వం వైఖరిపై తీవ్ర విమర్శలు చేశారు.

రైతుల సమస్యలపై కరీంనగర్ కలెక్టరేట్ వద్ద బీజేపీ ధర్నా

విజేత, కరీంనగర్ : రైతుల సమస్యలను పరిష్కరించాల ని డిమాండ్ చేస్తూ కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట బిజెపి శ్రేణులు ధర్నా నిర్వహించారు ప్రభుత్వం రైతుల దగ్గర తక్కువ ధరకు కొని ఎక్కువకు అమ్మతు నట్టేట ముంచుతోందని బి గ్రేడ్ వడ్లను తరుగు లేకుండా పాలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు 43 కిలోల వడ్లకు 40 కిలోలు జోకుతు దోపిడికి పాల్పడుతున్నారు అని రైతులకు తక్షణమే గిట్టుబాటు ధర కల్పించాలని నేతలు డిమాండ్ చేశారు

స్నేహితుడి తల్లి మృతికి రూ రూ .11500 ఆర్థిక సహాయం అందించిన బ్యాచ్ మిత్రులు

విజేత కరీంనగర్ ప్రతినిధి : కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మానకొండూరు ప్రాంతానికి చెందిన 1993 94 బ్యాచ్ స్నేహితులు తమ మిత్రుడు సూర్య వీరస్వామి తల్లి శ్రీమతి మౌర్య లచ్చవ్వ కృతికి సంతాపం తెలిపారు ఈ సందర్భంగా బ్యాచ్ సభ్యులు 11,500 జమ చేసి వీరస్వామికి ఆర్థిక సహాయం అందించారు ఎవరికీ నష్టం వచ్చిన అందరూ కలిసి సహాయం చేసుకుంటున్నారని ఈ ఐక్యత అనుబంధం భవిష్యత్తులోనూ కొనసాగాలని వారు ఆకాంక్షించారు ఈ సంఘటన స్నేహానికి నిలువెత్తు నిదర్శనంగా భావించారు.

రైతుల ధాన్యం లూటీ

- కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

విజేత, కరీంనగర్ : మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ లో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని డ్యూటీ చేస్తుందని ఆరోపించారు కొనుగోలు కేంద్రాలలో బస్తాకు మూడు నుంచి ఐదు కిలోలు తూకం వేస్తున్నారని బి గ్రేడ్ కింద వడ్లను కొనుగోలు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ ఆరోపణలు మీడియా సమావేశంలో చేశారు

విజేత
ఖమ్మం
ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

రాయితీపై పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ

- రైతులకు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అందజేత

విజేత, సత్తుపల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రైతులకు రాయితీపై పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొని రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ, పచ్చిరొట్ట పంటల సాగు ద్వారా భూసారాన్ని పెంపొందించుకోవడంతో పాటు రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు. రైతులు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా మార్చుకోవాలని సూచించారు.సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి మండలాలకు చెందిన రైతులు పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి హాజరై విత్తనాలను స్వీకరించారు. రైతులకు అవసరమైన వ్యవసాయ సలహాలు, పంటల నిర్వహణకు సంబంధించిన సూచనలను వ్యవసాయ శాఖ అధికారులు అందించారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, వ్యవసాయ శాఖ అధికారులు, సత్తుపల్లి, పెనుబల్లి, వేంసూరు మండలాల ఏవోలు, ఏఈవోలు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

మద్దతు ధర మాయమైందా..?

దళారుల దోపిడీతో మొక్కజొన్న రైతు విలవిల

- దళారులు–అధికారుల కుమ్మక్కుతో మొక్కజొన్న రైతులకు భారీ నష్టం
- మద్దతు ధర దక్కక క్వింటాల్‌కు రూ.700–900 వరకు నష్టపోతున్న రైతులు

విజేత, సత్తుపల్లి : వేంసూరు మండలంలోని మొక్కజొన్న రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మొక్కజొన్నకు గత సీజన్‌లో కనీస మద్దతు ధర (ఎంఎస్పి)గా క్వింటాల్‌కు రూ.2,400 ప్రకటించినప్పటికీ, స్థానికంగా రైతులకు ఆ ధర అందడం లేదని ఆరోపిస్తున్నారు. దళారులతో కుమ్మక్కైన కొందరు అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగా రైతులు క్వింటాల్‌కు కేవలం రూ.1,500 నుంచి రూ.1,700కే పంటను విక్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు.రైతుల పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించి సరైన ధర కల్పించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, సంబంధిత సొసైటీ సిబ్బంది బాధ్యతలను విస్మరిస్తున్నారని రైతులు ఆరోపించారు. స్థానికంగా కొనుగోలు ఏర్పాట్లు చేయకుండా, రైతులే తమ పంటను ఆంధ్రప్రదేశ్‌లోని భీమడోలు మార్కెట్ యార్డులకు తరలించాలని సూచిస్తున్నారని తెలిపారు.దీంతో రవాణా ఖర్చుల రూపంలో టన్నుకు రూ.2,000కు పైగా అదనపు భారం పడుతోందని రైతులు పేర్కొన్నారు. అంతేకాకుండా కాటా కూలి, సంచుల ఖర్చులు, లారీ వెయిటింగ్ ఛార్జీలు తదితర వ్యయాలు కూడా భరించాల్సి రావడంతో సాగు ఖర్చులు తిరిగి రాక తీవ్ర నష్టాలు చవిచూస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.మరోవైపు మార్కెట్‌లో దళారుల ఆధిపత్యం పెరగడంతో రైతులు తమ పంటకు గిట్టుబాటు ధర పొందలేకపోతున్నారని, అధికార యంత్రాంగం పర్యవేక్షణలో లోపాల వల్లే ఈ పరిస్థితి నెలకొందని ఆరోపించారు. రైతుల శ్రమకు తగిన ప్రతిఫలం అందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించి కనీస మద్దతు ధర అమలు చేయాలని డిమాండ్ చేశారు.జిల్లా యంత్రాంగం తక్షణమే జోక్యం చేసుకుని మొక్కజొన్న కొనుగోళ్లలో పారదర్శకత తీసుకురావడంతో పాటు రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టి న్యాయం చేయాలని వేంసూరు మండల మొక్కజొన్న రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

(ఐటిడిపి) కుట్టు మిషన్ల పథకంలో

అక్రమాలపై బీజేపీ ఆందోళన

- ఐటిడిపి పథకాన్ని ఎన్జీవోలు దుర్వినియోగం
- శిక్షణ, స్టైఫెండ్ పంపిణీలో అక్రమాల తీవ్ర ఆరోపణలు
- లబ్ధిదారుల వివరాలు బహిర్గతం చేయాలి
- నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలి
- పూర్తి స్థాయి విచారణ చేపట్టాలి
- సత్తుపల్లి బీజేపీ డిమాండ్

విజేత, సత్తుపల్లి : కేంద్ర ప్రభుత్వంలోని మినిస్ట్రీ ఆఫ్ టెక్స్‌టైల్స్ ఆధ్వర్యంలో డెవలప్‌మెంట్ కమిషనర్ (హ్యాండిక్రాఫ్ట్స్) ద్వారా అమలు అవుతున్న ఇంప్రూవ్డ్ టూల్ కిట్ డిస్ట్రిబ్యూషన్ ప్రోగ్రామ్ (ఐటిడిపి) పథకం సత్తుపల్లి లో అవకతవకలు జరుగుతున్నాయంటూ సత్తుపల్లి లోని భారతీయ జనతా పార్టీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. చేతిపనులు, కుట్టు పని, హస్తకళల రంగాల్లో పనిచేసే మహిళలు, కళాకారులకు శిక్షణ అందించి, స్టైఫెండ్ చెల్లించడం, కుట్టు మిషన్లు మరియు ఇతర పనిముట్లు పంపిణీ చేయడం ఈ పథకం ప్రధాన లక్ష్యమని పేర్కొంది.అయితే గత కొన్ని సంవత్సరాలుగా సత్తుపల్లి ప్రాంతంలో ఈ పథకాన్ని కొన్ని స్వచ్ఛంద సంస్థలు (ఎన్జీవోలు), మహిళా సంఘాలు, శిక్షణ కేంద్రాలు తమ స్వప్రయోజనాల కోసం దుర్వినియోగం చేస్తున్నాయనే ఆరోపణలు వస్తున్నాయని బీజేపీ నాయకులు తెలిపారు. శిక్షణ పేరుతో లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి ప్రభుత్వం అందించే స్టైఫెండ్‌లో కొంత మొత్తాన్ని తిరిగి తీసుకోవడం, నిజమైన అర్హులను పక్కనపెట్టి తమకు అనుకూలంగా ఉన్న వ్యక్తులకు మాత్రమే ప్రయోజనాలు కల్పించడం వంటి అంశాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు.

గోప్యంగా నిర్వహణపై ప్రశ్నలు

ఈ పథకం ద్వారా ఎవరు లబ్ధి పొందుతున్నారు, ఏ నియోజకవర్గంలో ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారు, ఎంతమందిని ఎంపిక చేశారు, శిక్షణ పూర్తి చేసిన వారి సంఖ్య ఎంత, ఎంతమందికి బ్యాంకు ఖాతాల ద్వారా నిధులు జమయ్యాయి, ఎంతమందికి కుట్టు మిషన్లు మరియు ఇతర పరికరాలు పంపిణీ చేశారనే వివరాలను ప్రజలకు వెల్లడించకుండా రహస్యంగా వ్యవహరిస్తున్నారని బీజేపీ ఆరోపించింది.అంతేకాకుండా స్థానిక ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలకు కూడా సమాచారం ఇవ్వకుండా కొందరు మహిళా సంఘాల నాయకులు, ఎన్జీవోలు ఈ పథకాన్ని నిర్వహిస్తున్నారని, వివరాలు కోరిన వారిని బెదిరించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆరోపణలు మరింత అనుమానాలకు తావిస్తున్నాయని పేర్కొన్నారు.

అధికారుల జోక్యం కోరిన బీజేపీ:

ఈ నేపథ్యంలో సంబంధిత కేంద్ర, రాష్ట్ర స్థాయి అధికారులు వెంటనే జోక్యం చేసుకుని ఐటిడిపి పథకంపై సమగ్ర విచారణ చేపట్టాలని బీజేపీ డిమాండ్ చేసింది. అలాగే ప్రతి నియోజకవర్గానికి సంబంధించిన లబ్ధిదారుల పూర్తి వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని, నిజమైన అర్హులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, పథకంలో చోటుచేసుకున్న అక్రమాలు, అవినీతిని వెలుగులోకి తీసుకురావాలని కోరింది.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ అధ్యక్షుడు బానోతు విజయ్, జిల్లా కార్యదర్శి సురేందర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు పాలకొల్లు శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి మంద శివ, తెనాలి అశోక్, నూతలకంటి పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

నేటి యువతకు ఆదర్శం యువ నాయకుడు మహా ప్రస్థానం

- కార్యకర్త నుంచి మండల అధ్యక్షుడు వరకు ప్రయాణం అమోఘం
- కటోర శ్రమకు ఫలితం
- నేటి యువతకు ఆదర్శంగా నిలిచిన చల్లా నాగులు

విజేత, తల్లాడ : నేటి యువత సమాజ అంచనాలకు విరుద్ధంగా జీవనశైలి అవలంబిస్తున్న తరుణంలో యువతకు ఆదర్శంగా దిక్సూచిగా తల్లాడ బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు చల్లా నాగులు నిలిచారు. ఆలోచన మేరకు ఉద్యోగం చేయాలి తన కుటుంబాన్ని చూసుకోవాలి అనే ఆలోచన నుంచి బయటికి వచ్చి పార్టీలో చేరాలి సమాజానికి సేవ చేయాలి అని ఆలోచనతో ఉద్యోగాన్ని సైతం వదులుకొని రాజకీయ రంగ ప్రవేశం చేశారు. యువత రాజకీయాలలోకి రావాలి నూతన సామ్రాజ్యాన్ని నిర్మించాలి అని ఎందరో మహానుభావులు పిలుపుమేరకు రాజకీయ రంగ ప్రవేశం చేసిన నాగులు మండల అధ్యక్షుడు హోదా వరకు ఎదిగిన శ్రమ పలువురు అభినందనలకు నిదర్శనం. యువతీ యువకులు రాజకీయాలలోకి వెళితే ఎవరూ పట్టించుకోరు మేము ఎదగలేము అనే భావన నుంచి రాజకీయాలలోకి యువత రావాలి నేటి సమాజంలో యువత అవసరం చాలా ఉంది అనే నమ్మకాన్ని నిలబెట్టి చూపించిన ఘనత నాగులకే దక్కుతుంది. నేటి సమాజంలో ఉన్న యువత ఆలోచన ధోరణి చాలా భిన్నంగా సమాజానికి ఎంతో ప్రమాదకరంగా ఉన్న ఇలాంటి తరుణంలో పలువురు యువతీ యువకులను పార్టీలోకి ఆహ్వానించి పార్టీ యొక్క సిద్ధాంతాలను వివరిస్తూ పార్టీ సిద్ధాంతాలకు అనుకూలంగా పనిచేస్తున్నారు. ఖమ్మం జిల్లాలో బిజెపి పార్టీ ఎలాంటి ప్రభావం లేని ఈ రోజులలో బిజెపి పార్టీ నుంచి పలువురని వార్డు సభ్యులుగా నిలబెట్టి తల్లాడ మండల పరిధిలో పలు పంచాయతీలలో వార్డు సభ్యులుగా గెలిపించి కాషాయం జండా ఎగరవేశారు. తల్లాడ పంచాయతీ పరిధిలో అసలు బిజెపి పార్టీ ఎక్కడ ఉంది పార్టీ ఎలా గెలుస్తుంది అని అన్న విమర్శకుల నుంచి కూడా ప్రశంసలు పొందారు. అత్యంత ప్రజాదరణ కలిగిన పార్టీ కేంద్ర ప్రభుత్వం అధికారంలో ఉన్న బిజెపి పార్టీకి ఉన్న నియమ నిబంధనలు అనుకూలంగా పనిచేసే మండల అధ్యక్షుడిగా ఎన్నిక వ్వటం అసాధ్యమైన ప్రయాణం. అలాంటి ప్రయాణాన్ని చేదించి మండల అధ్యక్షుడిగా ఎన్నిక కాబడ్డారు అంటే పార్టీ కోసం చేసిన కఠోర శ్రమ అనే చెప్పాలి.

రాజకీయ రంగ ప్రవేశం....

చల్లా నాగులు 2012 లో రాజకీయ రంగ ప్రవేశం చేశారు. మొదటిగా టిడిపి పార్టీలో కార్యకర్తగా చేరి పార్టీ ఎదుగుదలకు పార్టీ నుంచి పోటీలో నిలిచిన అభ్యర్థుల గెలుపులో తన వంతు కృషి అందించారు. అప్పటి ఎంపీపీ ఎంపీటీసీ జడ్పీటీసీ అభ్యర్థుల గెలుపులో విశేష కృషి అందించి పేరు ప్రఖ్యాతలు పొందారు. అనంతరం 2019 లో తల్లాడ ఎంపీటీసీ 2 గా వారి సతీమణి చల్లా తిరుమల దేవిని స్వాతంత్ర అభ్యర్థిగా నిలబెట్టి పార్టీలో అపార అనుభవం, ఆర్థికంగా గట్టిగా ఉన్న అభ్యర్థులను పైన సైతం గెలుపొందటం విశేషం. అభ్యర్థుల విజయంలో పాలుపంచుకున్నందుకుగాను అప్పటి ఎంపీ నామా నాగేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం బీఆర్ఎస్ పార్టీ ఆహ్వానం మేరకు బిఆర్ఎస్ పార్టీలో చేరి మండల ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోబడ్డారు. పార్టీకి చేసే సేవలు గుర్తించి బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు బిజెపి పార్టీలో చేర్చుకున్నారు. అనంతరం పార్టీ యొక్క నియమ నిబంధనలకు లోబడి పనిచేసి బిజెపి పార్టీ మండల అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు.

కుటుంబ నేపథ్యం

చల్లా కృష్ణయ్య జమలమ్మల నలుగురు సంతానంలో రెండవ కుమారుడు చల్లా నాగులు, చల్ల కృష్ణయ్య కూడా మొదటి నుంచి పార్టీ కోసం పని చేసి పార్టీ పెద్దల నుంచి ప్రశంసలు పొందారు. చెల్లా నాగుల యొక్క తల్లిదండ్రులు వ్యవసాయం చేస్తూ జీవనం సాగించేవారు, భార్య అయిన చల్లా తిరుమలా దేవి ఎంపీటీసీగా సేవలందించి పలువురు ప్రశంసలు పొందారు. మొదటిలో రాజకీయాలలోకి వస్తా అన్న చల్ల నాగులు అభ్యర్థులను తండ్రి చల్లా కృష్ణయ్య వద్దు అని వారించారు. ఏదైనా ఉద్యోగం చేస్తూ హాయిగా జీవించమని సలహా ఇచ్చారు కానీ చల్ల నాగులకు పార్టీ పరంగా ఉన్న ఇష్టాన్ని సేవను అర్థం చేసుకొని ఒప్పుకున్నారు. ఇటీవలే జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రిని కోల్పోయి తీవ్ర మనస్థాపానికి గురయ్యారు.

ఉన్నత విద్య, ఉద్యోగం..

స్థానిక బాల భారతి విద్యాలయంలో ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యను అభ్యసించారు. ఇంటర్మీడియట్ సూర్య కాలేజీ నందు అభ్యసించి ఉన్నత చదువులు నిమిత్తం ఖమ్మం వెళ్లి గౌతమ్ డిగ్రీ కాలేజీలో డిగ్రీ పట్టా అందుకున్నారు. అనంతరం ప్రముఖ పాలు ఉత్పత్తి సంస్థలో ఉద్యోగంలో చేరి రాజకీయాలు మీద ఉన్న శ్రద్ధతో నాయకుల పిలుపు మేరకు ఉద్యోగాన్ని వదిలి పార్టీలో చేరారు.

భవిష్యత్ కార్యాచరణ...

ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు చల్లా నాగులు మాట్లాడుతూ భవిష్యత్తులో పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని, మండలంలో పార్టీ ఎదుగుదలకు కార్యకర్తలను నాయకులను కలుపుకుంటూ భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. మండలంలో బిజెపి పార్టీ గెలిచా అవకాశం లేదని ఎగతాళి చేసిన నాయకులకు కూడా వార్డ్ మెంబర్ల గెలుపు పార్టీ ఎదుగుదలకు ఒక ఉదాహరణగా కనిపించింది. తన మీద నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన అధిష్టానానికి ధన్యవాదాలు తెలుపుతూ భవిష్యత్తులో మరింత విజయాలు అందుకునే దిశగా పనిచేస్తామని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ రాజకీయాలలో ప్రవేశించి సేవ పథంలో నడవాలని తెలిపారు.

సంక్షేమం.. అభివృద్ధి.. మహిళా సాధికారికతకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది

- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ

విజేత, సంగారెడ్డి ప్రతినిధి : సంక్షేమం, అభివృద్ధి, మహిళా సాధికారికత, సామాజిక భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం బలమైన బాసటగా నిలుస్తోందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. జిల్లాలో 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కంది సమీపంలోని ఎల్.ఎన్. కన్వెన్షన్ సెంటర్‌లో శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం దూరదృష్టితో నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. వ్యవసాయ రంగంలో రైతులకు అండగా నిలవడం ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. కుటుంబ సంక్షేమానికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్య సేవలు అవసరమని, ప్రతి ఒక్కరు ఆత్మగౌరవంతో జీవించేలా నైపుణ్య ఆధారిత విద్యను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో గత ఏడాది వెయ్యి ప్రీ–ప్రైమరీ పాఠశాలలు ఏర్పాటు చేయగా, అందులో జిల్లాలోనే సుమారు 130 పాఠశాలలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నామని, ప్రతి నియోజకవర్గంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు లక్ష్యంగా ఒక్కోటి రూ.200 కోట్లతో యంగ్ ఇండియా పాఠశాలలను నిర్మిస్తున్నామని వివరించారు. మహిళలు ఆర్థికంగా ఎదిగి స్వయం సమృద్ధిగా జీవించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజీ, వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని తెలిపారు. ఇందిర శక్తి మహిళా క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, నైపుణ్య శిక్షణ ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు.ఆరోగ్య రంగంలో ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచడంతో పాటు 163 కొత్త చికిత్సలను చేర్చినట్లు మంత్రి తెలిపారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు 90 శాతం వైద్య సేవలు జిల్లాలోనే అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతి 35 కిలోమీటర్లకు ట్రామా కేర్ సెంటర్, ప్రతి 25 కిలోమీటర్లకు డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో 9 వేల నర్సింగ్ పోస్టులు భర్తీ చేయడంతో పాటు 16 నర్సింగ్ కాలేజీలు ఏర్పాటు చేశామని, మొత్తం 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసినట్లు చెప్పారు. సిబ్బంది, మందుల కొరతపై ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సనత్‌నగర్‌లో వెయ్యి పడకల టిమ్స్ ఆసుపత్రిని జూన్ నెలలో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు.టి.జి.ఐ.ఐ.సి చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల్లో అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ ఆరు గ్యారంటీలను ప్రజలకు సమర్థవంతంగా అందిస్తోందన్నారు. చెప్పింది చేసి చూపించే ప్రభుత్వంగా ముందుకు సాగుతోందని తెలిపారు.జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, జిల్లా యంత్రాంగం అన్ని శాఖల సమన్వయంతో పారదర్శక పాలన అందించే దిశగా కృషి చేస్తోందన్నారు. జిల్లాను రాష్ట్రంలో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో కులాంతర వివాహం చేసుకున్న జంటలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ చెక్కులను మంత్రి, టి.జి.ఐ.ఐ.సి చైర్‌పర్సన్ పంపిణీ చేశారు. 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహించిన జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను మంత్రి అందజేశారు.కార్యక్రమానికి ముందు మంత్రి, టి జి ఐ ఐ సి చైర్‌పర్సన్ వివిధ శాఖలు ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లను సందర్శించి వ్యవసాయ, ఉద్యాన శాఖలు ప్రదర్శించిన ఆయిల్ ఫామ్ మొక్కలు, డ్రోన్ సాంకేతికత తదితరాలను పరిశీలించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వివిధ శాఖలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై డాక్యుమెంటరీలను ప్రదర్శించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, సి.డి.సి చైర్మన్ రామ్‌రెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎం.ఏ. ఫహీమ్, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, అదనపు కలెక్టర్ పాండు, మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత, ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

'స్పార్క్' కార్యక్రమంలో భాగంగా ఖాకీ కిడ్స్, పోలీసు సిబ్బందికి భవిష్యత్తుపై దిశానిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్.

విజేత, సంగారెడ్డి ప్రతినిధి : పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న పోలీసు కుటుంబాలకు చెందిన పిల్లలు, పోలీసు సిబ్బంది వ్యక్తిగత మరియు వృత్తిపరమైన అభివృద్ధి సాధించేందుకు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో "స్పార్క్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి ఖాకీ కిడ్స్‌కు భవిష్యత్తులో ఉన్న అవకాశాలు, విద్య ప్రాముఖ్యత, లక్ష్య సాధన, క్రమశిక్షణ మరియు వ్యక్తిత్వ వికాసంపై పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. చిన్నప్పటి నుంచే స్పష్టమైన లక్ష్యంతో, సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ కష్టపడి చదివితే విజయాన్ని సాధించడం సులభమని అన్నారు. ఆధునిక సాంకేతికత అందుబాటులో ఉన్న ఈ రోజుల్లో సాంకేతికతను మంచికి వినియోగించుకొని విజయం దిశగా అడుగులు వేయాలని సూచించారు. గడిచిన సంవత్సరాలకు చెందిన మోడల్ పేపర్లను రిఫర్ చేయాలని, క్రమం తప్పకుండా న్యూస్ పేపర్ చదివే అలవాటు పెంపొందించుకోవాలని తెలిపారు.ఖాకీ కిడ్స్‌కు మరింత ప్రోత్సాహం అందించేందుకు జిల్లా పోలీసు కార్యాలయంలో స్టడీ హాల్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా పోలీసు సిబ్బంది విధులతో పాటు కుటుంబ సభ్యుల భవిష్యత్తుపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని, పిల్లల విద్యాభివృద్ధికి ప్రోత్సాహం అందించాలని సూచించారు. అర్హత కలిగిన సిబ్బంది కూడా సమయానుసారంగా చదివి పోటీ పరీక్షల్లో సత్తా చాటాలని అన్నారు.ఈ "స్పార్క్" కార్యక్రమం ప్రతి శుక్రవారం నిర్వహించడం జరుగుతుందని, అర్హత కలిగిన ఖాకీ కిడ్స్ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో అధికారులు, పోలీసు సిబ్బంది, ఖాకీ కిడ్స్ మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నర్సాపూర్ సబ్ డివిజన్ విద్యుత్ ఆఫీస్ లో ఏసీబీ దాడులు

- **కాంట్రాక్టర్ బిల్లుల కోసం లంచం డిమాండ్ చేశారనే ఆరోపణలు**
- **ఏడీఈ రమణారెడ్డి చిక్కులో..**

విజేత మెదక్ : నర్సాపూర్ సబ్ డివిజన్ విద్యుత్తు కార్యాలయంలో మెరుపు సోదాలు.. అధికారుల్లో టెన్షన్మెదక్ జిల్లా నర్సాపూర్ విద్యుత్ శాఖ సబ్ డివిజన్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు చేపట్టిన ఆకస్మిక దాడులు సంచలనంగా మారాయి. విద్యుత్ శాఖ ఏడీఈ రమణారెడ్డి ఒక విద్యుత్ కాంట్రాక్టర్ కు సంబంధించిన బిల్లుల క్లియరెన్స్ విషయంలో లంచం డిమాండ్ చేసినట్లు వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా ఏసీబీ అధికారులు రంగంలోకి దిగినట్లు సమాచారం.గురువారం ఉదయం నుంచే నర్సాపూర్ సబ్ డివిజన్ కార్యాలయానికి చేరుకున్న ఏసీబీ బృందాలు కార్యాలయంలో సోదాలు నిర్వహించాయి. కీలక ఫైళ్లు, బిల్లుల రికార్డులు, కంప్యూటర్ డేటా, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన పత్రాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించినట్లు తెలిసింది. కొంతకాలంగా కాంట్రాక్టర్ల బిల్లుల చెల్లింపుల్లో జాప్యం, అనధికార డిమాండ్లపై ఫిర్యాదులు వచ్చినట్లు సమాచారం. ఒక విద్యుత్ కాంట్రాక్టర్ పనులకు సంబంధించిన బిల్లులు విడుదల చేయాలంటే లంచం ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు ఆరోపణలు రావడంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ఫిర్యాదు ఆధారంగానే ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో దాడులు నిర్వహించినట్లు తెలుస్తోంది.ఏసీబీ అధికారులు ఒక్కసారిగా కార్యాలయంలోకి ప్రవేశించడంతో అక్కడి సిబ్బంది ఉలిక్కిపడ్డారు. దాడుల విషయం బయటకు రావడంతో స్థానికులు, ప్రజలు కార్యాలయం వద్దకు భారీగా చేరుకున్నారు. "ఇంకా ఎవరెవరి పేర్లు బయటకు వస్తాయి.. శాఖలో మరెన్ని అక్రమాలు వెలుగులోకి వస్తాయి.. అనే చర్చ నర్సాపూర్‌లో జోరుగా సాగుతోంది. విద్యుత్ శాఖలో కనెక్షన్లు, పనుల ఆమోదాలు, బిల్లుల క్లియరెన్స్ వంటి అంశాల్లో అవినీతి ఆరోపణలు తరచూ వినిపిస్తున్న నేపథ్యంలో ఈ దాడులు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ప్రజలకు సేవలు అందించే శాఖల్లో అవినీతిని ఉపేక్షించబోమనే సంకేతాన్ని ప్రభుత్వం ఇస్తోందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

విజేత
మెదక్
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

చివరి ధాన్యపు గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

- టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి

విజేత, సంగారెడ్డి ప్రతినిధి : చివరి ధాన్యపు గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని టీజీ ఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిధి లోని గొల్లపల్లి, కొండాపూర్ గ్రామాలలోని జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనంతగా జొన్నల కు ప్రభుత్వం రూ 2699 మద్దతు ధర కల్పించిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల పక్ష పాతి అని, రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించడం జరిగిందన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రతి ఒక్కరు తమ ధ్యానాన్ని కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలన్నారు. రైతులు ధాన్యం తీసుకువచ్చే సమయంలో వ్యవసాయ విస్తరణ అధికారి పంట సాగు ధృవీకరణ,పట్టా పాస్ బుక్ జిరాక్స్, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డ్ జిరాక్స్ తీసుకొని రావాలని సూచించారు. రైతులు ధాన్యం విక్రయించిన 72 గంటల్లో డబ్బులు రైతుల ఖాతాల్లో జమచేయాలని సూచించారు. ధాన్యం తీసుకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ప్రతి కేంద్రంలో గన్ని బ్యాగులు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఆత్మ కమిటీ చైర్మెన్ ప్రభు, సొసైటీ చైర్మెన్ లు శ్రీకాంత్ రెడ్డి, మాణిక్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, నాయకులు నర్సింహ రెడి, నర్సింలు, వెంకటేశం గౌడ్, జాకీర్,ప్రభుదాస్ , విఠల్ రెడ్డి, తది తరులు పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లి ఆలయానికి నగదు అందజేత

విజేత గజ్వేల్ : సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి గ్రామానికి చెందిన భాగ్యలక్ష్మి –శ్రీశైలం యాదవ్ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా ముదిరాజుల పెద్దమ్మ తల్లి దేవాలయానికి తమ వంతు సహాయంగా 5000 రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ లు మాట్లాడుతూ ముదిరాజుల పెద్దమ్మ తల్లి కి విరాళం అందజేయడం ఎంతో అభినందనీయం అన్నారు.వారి ఈ సేవాభావం మరెందరికో ఆదర్శంగా నిలవాలని కోరుకుంటూ పెద్దమ్మ తల్లి దీవెనలు ఎల్లవేళలా వారి కుటుంబంపై ఉండి ఆయురారోగ్యాలు సుఖసంతోషాలు, ఐశ్వర్యం ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని తెలిపారు.ఈ కార్యక్రమం లో కుంట సత్యం, కుంట బాలచంద్రం, కుంట శ్రీను ముదిరాజ్ నాయకులు తదితరులు ఉన్నారు.

ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

- పాల్గొన్న చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ దేవర సమతా వెంకట్ రెడ్డి

విజేత చేవెళ్ల : యువత ఇంటి పరిసరాలతో పాటు చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి అన్నారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ భాగంగా శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 18వ వార్డులోని మంగలి కళ్యాణి యాదగిరి పర్యవేక్షణలో అంగడి బజారు యూత్ ఫర్ క్లీన్ తెలంగాణ కార్యక్రమం కాలనీలో నిర్వహించి చెత్త చెదారం తొలగించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ.మన చుట్టున్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. చెత్త చెదారం ఎక్కడబడితే అక్కడ వేయకుండా తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా చేసి బండిలో వేసి పరిశుభ్రతకు సహకరించాలని సూచించారు. మన పరిసరాలు బాగుంటేనే ఆరోగ్యపరమైన సమస్యలు రాకుండా ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ కౌన్సిలర్ మాజీ సర్పంచ్ బండారి శైలజ ఆగి రెడ్డి, చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ యాదగిరి గారు, కౌన్సిలర్లు మధ్యల శ్రీనివాస్, బక్క రెడ్డి మాధవి యాదిరెడ్డి,తాళ్లపల్లి నరసింహులు, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, మాజీ వార్డు సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి, మున్సిపాలిటీ సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

విజేత
నల్గొండ
నల్గొండ, సూర్యపేట, యాదాద్రి భువనగిరి

శ్రీ మేరమ్మ యాడి ఆలయ నిర్మాణానికి లక్ష 16 రూపాయలు విరాళం

- బిఆర్ఎస్ నాయకులు వడ్త్య రమేష్ నాయక్

విజేత, దేవరకొండ : నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం చందంపేట మండలం పోలేపల్లి పరిధిలోని మానవత్ తండాలో ఒక శుభ పరిణామం చోటుచేసుకుంది. తండాలో నూతనంగా నిర్మించ తలపెట్టిన బంజారా దైవం శ్రీ శ్రీ మేరమ్మ యాడి ఆలయ స్థలాన్ని బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్ సందర్శించారుతండా వాసుల ప్రత్యేక ఆహ్వానం మేరకు ఆలయ స్థలాన్ని పరిశీలించిన ఆయనకు, స్థానికులు గుడి నిర్మాణ పరిస్థితిని వివరించారు. ఆలయ నిర్మాణానికి తమ వంతు సహాయం అందించాలని తండా ప్రజలు కోరగా, వడ్త్య రమేష్ నాయక్ సానుకూలంగా స్పందించారు. నూతన గుడి నిర్మాణానికి తన వంతు సహాయంగా అక్షరాలా లక్షా నూట పదహారు రూపాయలు అందిస్తానని ఆయన మాట ఇచ్చారు. ఈ సందర్భంగా తండా ప్రజలు, ముఖ్య నాయకులు కలిసి వడ్త్య రమేష్ నాయక్ ను శాలువాతో ఘనంగా సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాయి రాథోడ్, మానవత్ తండా సర్పంచ్ కవిత హర్యా నాయక్, బి ఆర్ ఎస్ నాయకులు పోల్లేపల్లి మాజీ సర్పంచ్ మహేష్, చందంపేట మాజీ జడ్పీటీసీ సలహాదారులు రామావత్ మోహన్ కృష్ణ, ధర్మ నాయక్, బాలు నాయక్, గుడి పూజారి తిరుపతి, వార్డు మెంబర్ సబిత, పత్య నాయక్, రాజు, మహేష్, శ్రీను నాయక్, శ్రీకాంత్, లక్ష్మణ్ నాయక్, వినోద్, హేమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత

విజేత, వలిగొండ : వలిగొండ మండలంలోని సంగెం గ్రామానికి చెందిన గంగాపురం అంజయ్య గురువారం అనారోగ్యంతో మృతి చెందగా అదే గ్రామానికి చెందిన సురకంటి మురళీధర్ రెడ్డి శుక్రవారం మృతుని పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించి మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన పాలెం రాములమ్మ ఇటీవల మృతి చెందగా ఆమె దశదినకర్మలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తాడూరి లలిత లింగస్వామి, సురకంటి చంద్రారెడ్డి, జక్కల వెంకటేశం, వరికుప్పల మల్లేశం, ఉండాడి వెంకటేశం, కాసుల శ్రీకాంత్, జక్కల బిక్షపతి, చిలకల మహేష్, బాతరాజు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరం అంగట్లో అక్రమ వసూళ్లు పట్టించుకోని అధికారులు

విజేత, మహేశ్వరం : మహేశ్వరం మండల కేంద్రంలో ప్రతి శుక్రవారం జరిగే వారసంతలో నిర్వాహకులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని రైతులు బాధపడుతున్నారు మండల కేంద్రానికి చుట్టుపక్కల ఉన్న గ్రామాల చిన్న రైతులు వారం సంతలో తాము పండించే కూరగాయలను అంగట్లో అమ్ముకోవడానికి వస్తున్నారు . వారి వద్ద నుండి తై బజార్ నిర్వాహకులు టమాట బాక్స్ కి 50 రూపాయలు సంచికి 50 రూపాయల నుండి 100 రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. ఉదయం రైతుల దగ్గర వసూలు చేసి సాయంత్రం అంగట్లో అమ్ముకునే వారి దగ్గర కూడా 150 రూపాయలు వసూలు చేస్తుంటే అడిగే వారు లేరన్నారు ఇదేంటి అని రైతులు ప్రశ్నిస్తే మేము లక్షలు పెట్టి కొన్నాము ఇలాగే వసులు చేస్తామని బెదిరిస్తున్నారని రైతులు వాపోతున్నామని ఆవేదన చెందుతున్నమని చెప్పారు.ఈ విషయమై రెండు వారాల ముందు మహేశ్వరం గ్రామపంచాయతీ సెక్రటరీ గారి దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని రైతుల ఆవేదన చెందుతున్నారు ఎటువంటి వసతులు కల్పించకుండా సూచిక బోర్డు ఏర్పాటు చేయకుండా విధివిధానాల రూపొందించకుండా రైతుల పొట్ట కొడుతున్న దళారుల ఆగడాలను అడ్డుకోవాలని రైతులు కోరుతున్నారు,

వృద్ధురాలి మెడలో నుంచి పుస్తెలతాడు, గుండ్లు లాక్కెళ్ళిన గుర్తుతెలియని దుండగుడు

- యాచారం పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు.
- నిందితుడి ఆచూకీ కోసం ప్రత్యేక బృందాల ఏర్పాటు
- గాలింపు చర్యలు ముమ్మరం చేసిన పోలీసులు.

విజేత, ఇబ్రహీంపట్నం : యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని గాండ్లగూడ గ్రామంలో వృద్ధ మహిళపై చైన్ స్నాచింగ్ కేసు నమోదు అయ్యింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం ఉదయం సుమారు 08:30 గంటల సమయంలో యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని గాండ్లగూడ గ్రామంలో దేవరకొండ పోచమ్మ అనే వృద్ధ మహిళ తన ఇంటి ముందు కూర్చొని ఉండగా, గుర్తు తెలియని వ్యక్తి ఆమె వద్దకు వచ్చి మెడలో ఉన్న సుమారు మూడున్నర (3.5) తులాల బంగారు పుస్తెలతాడు, బంగారు గుండ్లను బలవంతంగా లాక్కొని, బైక్‌పై అక్కడి నుండి పారిపోయినాడు. ఈ విషయపై బాధితురాలి ఫిర్యాదు మేరకు యాచారం పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడమైనది. నిందితుడి ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానిత వ్యక్తుల సమాచారం ఉంటే వెంటనే పోలీసు కంట్రోల్ రూమ్ 100 / 8712662599 కు తెలియజేయాలని యాచారం ఎస్.హెచ్.ఓ నందీశ్వర్ రెడ్డి తెలిపారు.

డంపింగ్ యార్డ్ పవర్ ప్లాంట్ తరలించకపోతే ఆమరణ దీక్ష

- మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ హెచ్చరిక

- దుండిగల్ తండా-2లో డంపింగ్ యార్డ్, పవర్ ప్లాంట్‌పై ప్రజల ఆగ్రహం

అమర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

విజేత, దుండిగల్: దుండిగల్ సర్కిల్ పరిధిలోని దుండిగల్ తండా–2లో ఉన్న డంపింగ్ యార్డ్ మరియు పవర్ ప్లాంట్ కారణంగా స్థానిక ప్రజలు తీవ్రమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని దుండిగల్ మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ ఆరోపించారు. ఈ మేరకు దుండిగల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు.గత రెండు సంవత్సరాలుగా డంపింగ్ యార్డ్‌లో చెత్తను బహిరంగంగా వేయడం, అనంతరం మంటలు పెట్టడంతో తండా మొత్తం పొగతో కమ్ముకుపోతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఊపిరితిత్తుల వ్యాధులు, కిడ్నీ సమస్యలు, మహిళల్లో గర్భసంచి సంబంధిత అనారోగ్యాలు పెరిగిపోయాయని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి బాధితులకు కార్పొరేట్ వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. గతంలో అప్పటి కమిషనర్ తండాలను మోడల్ కాలనీలుగా అభివృద్ధి చేస్తామని, డంపింగ్ యార్డ్ చుట్టూ ప్రహరీ నిర్మించి తడి, పొడి చెత్తను వేరు చేసి ఎరువుల తయారీ చేపడతామని హామీ ఇచ్చారని తెలిపారు. అయితే ప్రస్తుతం చెత్తను రోడ్లపై వేస్తూ తగులబెట్టడం వల్ల పరిస్థితి మరింత దారుణంగా మారిందన్నారు.డంపింగ్ యార్డ్, పవర్ ప్లాంట్‌ను వెంటనే అక్కడి నుంచి తరలించాలని, తండాలోని రోడ్లను శుభ్రం చేసి చెత్తను తొలగించాలని ప్రజలు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మూడు తండాల ప్రజలు కలిసి ఆమరణ నిరాహార దీక్షకు దిగుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ అధ్యక్షులు

దుబ్బచెర్లలో స్మశాన భూమి అక్రమాలపై గ్రామస్థుల ఫిర్యాదు

విజేత, మహేశ్వరం : మహేశ్వరం మండలంలోని దుబ్బచెర్ల గ్రామంలో ఎస్సీ మాదిగల స్మశాన వాటిక భూమిని అక్రమంగా వినియోగిస్తున్నారని గ్రామస్థులు ఆరోపించారు. గ్రామ సర్పంచ్ లిల్లీమేరి భర్త ఏరువ స్లీవారెడ్డి మరియు గ్రామపంచాయతి కార్యదర్శి శ్రీనివాస్ నాయక్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని వారు పేర్కొన్నారు.గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం, ఎస్సీ వర్గానికి చెందిన స్మశాన వాటిక భూమిని స్వప్రయోజనాల కోసం వినియోగిస్తున్నారని ఆరోపించారు. దీంతో గ్రామ ప్రజలకు నష్టం జరుగుతోందని, ఎస్సీ వర్గాల హక్కులు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై పలుమార్లు గ్రామస్థాయి అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు.ఈ నేపథ్యంలో గ్రామస్థులు ఎర్ర కృష్ణ, పొట్టగళ్ల అశోక్, ఎర్ర రాజు, నడ్డి నరేష్, నడ్డి నర్సింహ, పొట్టగళ్ల దేవేందర్, జాను నాయక్ తదితరులు కలిసి ఎంపీడీవో, ఎంఆర్వో, ఆర్డీవో, డీపీవోలకు ఫిర్యాదు చేశారు. గ్రామపంచాయతి భూమిపై జరిగిన అక్రమాలను వెంటనే పరిశీలించాలని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, భూమిని తిరిగి గ్రామపంచాయతికి అప్పగించేలా చర్యలు చేపట్టాలని, సంబంధిత అధికారులపై విచారణ జరపాలని వారు కోరారు.

కెఎల్ఆర్ సహకారంతో మహేశ్వరంలో అభివృద్ధి పనులు

- మహేశ్వరం గ్రామ 6వ వార్డులో హెచ్ఎండిఏ నిధులతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన పలువురు నాయకులు

విజేత మహేశ్వరం : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో 6 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, సహకారంతో హెచ్ఎండిఏ నిధులు 5 లక్షలతో సిసి రోడ్డు పనులు ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్, శివగంగా ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగల్ల లాజర్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, బిఆర్ఎస్ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు కటికల మహేందర్ ముదిరాజ్,గ్రామపంచాయతీ సభ్యులు కడమోని స్వాతి ప్రభాకర్, షేక్ ఆజం, ఆకుల వీరిబాబు, రూకేష్ నాయక్, సున్నం స్వప్న కృష్ణ, స్వర్ణ గంటి సంజీవ, కాకి పరమేష్ ముదిరాజ్, పోల్కం సునీతా మహేందర్, మహేశ్వరం గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కర్రెల రాములు ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ సమన్వయకర్త ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్, శివగంగా ఆలయ కమిటీ డైరెక్టర్లు పోతర్ల తిరుపతయ్య యాదవ్, ఏపూరి సాయిలు, పేయ్యాల దేవేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహేశ్వరం గ్రామ 11 వ వార్డు ఇంచార్జ్ గదగుటి జంగయ్య ముదిరాజ్,10 వ వార్డు ఇంచార్జ్ కాకి మల్లేష్ ముదిరాజ్,14వ వార్డు ఇంచార్జ్ పుట్లగారి చందు, గ్రామస్తులు గాజుల నరసింహ, కున శ్రీనివాస్, ఏపూరి వెంకటయ్య, షేక్ షానవాజ్, తదితరులు పాల్గొన్నారు.

దళిత వర్గాల ఉన్నతికి పాటుపడిన గొప్ప వ్యక్తి మాదరి భాగ్యరెడ్డి వర్మ..! - జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

విజేత మామడ : శుక్రవారం ఉదయం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో భాగ్యరెడ్డి వర్మ 138 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్, పలువురు అధికారులతో కలిసి భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సమాజంలోని అసమానతలను తొలగించేందుకు జీవితాంతం పాటుపడిన గొప్ప వ్యక్తి భాగ్యరెడ్డి వర్మ అని అన్నారు. దళిత బాలికల కోసం నాటి నిజాం కాలంలోనే 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించారని గుర్తుచేశారు. కుల వివక్షత నిర్మూలన, మూఢనమ్మకాలపై చైతన్యం, దేవదాసీ వ్యవస్థ నిర్మూలన, మద్యపాన నిషేధం, బాలిక విద్యా, అనేక విషయాల్లో ప్రజలను చైతన్యం చేశారని గుర్తు చేశారు. ఆది హిందూ సోషల్ లీగ్ సంస్థను ఏర్పరిచి జాతుల మధ్య అంతరాలు తొలగించారని తెలిపారు. భాగ్యరెడ్డి వర్మ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. నేటి యువత భాగ్యరెడ్డి వర్మను మార్గదర్శకంగా తీసుకోవాలని సూచించారు. సమాజంలో విశిష్ట మార్పులకు కృషిచేసిన మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలు ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయం అని చెప్పారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా గొప్ప వ్యక్తుల విశేషాలను నేటి తరాలకు అందించిన వారమవుతామని తెలిపారు. ఈ జయంతి వేడుకల్లో జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి దయానంద్, ఈడి ఎస్సీ కార్పొరేషన్ శంకర్, బిసి, ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు శ్రీనివాస్, అంబాజీ, మోహన్ సింగ్, సిపిఓ జీవరత్నం, ఉపాధి కల్పన అధికారి విజయలక్ష్మి , జిల్లా పౌర సంబంధాల అధికారి విష్ణువర్ధన్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక"తో జిల్లా అభివృద్ధికి బాటలు..!

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

విజేత, మామడ : శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయి "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి, తెలంగాణ రాష్ట్ర గీతం ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, కార్యక్రమానికి సంబంధించిన ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. అనంతరం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళికతోనే జిల్లా సమగ్రాభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు ప్రజలకు మెరుగ్గా అందించడమే ఈ ప్రణాళిక ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే గ్రామీణ, నియోజకవర్గ స్థాయిలలో సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో 99 రోజుల ప్రణాళికలో భాగంగా పారిశుధ్యం, పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్, విద్య, వైద్యం, 'అరైవ్ అలైవ్',రైతు వారోత్సవాల కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించామని కలెక్టర్ వివరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన పనులను, భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాల వివరాలను అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని, వివిధ శాఖల ఆధ్వర్యంలో స్టాళ్లను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, భైంసా, ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్లు దత్తాద్రి, అంకం మౌనిక, మార్కెట్ కమిటీ చైర్మన్లు, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వీవోఏల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

విజేత అదిలాబాద్ ప్రతినిధి : గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ పరిధిలో పనిచేస్తున్న వీవోఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.శుక్రవారం రెబ్బెన మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయం ఎదుట వీవోఏల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 ఏళ్లుగా మహిళా సంఘాలను బలోపేతం చేస్తూ ప్రభుత్వ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్న వీవోఏలకు కేవలం రూ.5 వేల వేతనం ఇవ్వడం అన్యాయమన్నారు. వెంటనే కనీస వేతనం రూ.20 వేలుగా అమలు చేసి గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.నిత్యావసర ధరలు పెరిగిపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో రూ.5 వేలతో కుటుంబ పోషణ అసాధ్యమని పేర్కొన్నారు. పెద్ద పెద్ద సంస్థలకు లక్షల కోట్లు మాఫీ చేసే ప్రభుత్వం పేద మహిళల శ్రమకు తగిన గుర్తింపు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు.వీవోఏలకు భవిష్య నిధి, ఉద్యోగ భీమా, ఆరోగ్య భీమా సదుపాయాలు కల్పించాలని, అర్హులైన వారికి సమన్వయకర్తలుగా పదోన్నతులు ఇవ్వాలని కోరారు. అలాగే 58 జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్నికల హామీలు అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని విస్తరిస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో వీవోఏ జిల్లా అధ్యక్షుడు భీమేష్, నాయకులు తిరుపతి, కృష్ణ, ప్రభాకర్, శంకర్, సురేఖ, కవిత, రజిత, రాజేశ్వరి, శ్రీనివాస్, సులోచన, రవి, లింగన్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాకి ఈశ్వర్ ముదిరాజ్

విజేత, మహేశ్వరం : మహేశ్వరం గ్రామ రూప వెడ్స్ ప్రవీణ్ ఎంగేజ్మెంట్ ఫంక్షన్ కు హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో విఆ ర్ఎస్ కన్వెన్షన్ హాల్లో జరిగిన మహేశ్వరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్ణగంటి చంద్రయ్య కూతురు రూప వెడ్స్ ప్రవీణ్, ఎంగేజ్మెంట్ ఫంక్షన్ కు హాజరైన నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగల్ల లాజర్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, శివగంగ ఆలయ కమిటీ డైరెక్టర్ పేయ్యల దేవేందర్, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ సమన్వయకర్త ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్, రంగారెడ్డి జిల్లా సీనియర్ జర్నలిస్టు చిక్కిరి శ్రీకాంత్, తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి మహేశ్వరం గ్రామ 2 వ వార్డు ఇంచార్జ్ గదగుటి మహేందర్ ముదిరాజ్, 14 వ వార్డు ఇంచార్జ్ పుట్లగారి చందు, గ్రామస్తులు దానప్ప గారి కిరణ్, పేయ్యాల మహేందర్, దండు కృష్ణ, తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు,

విజేత
ఆదిలాబాద్
ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, కొమురంభీం ఆసిఫాబాద్

102 అంబులెన్స్ సేవలు గర్భిణీలకు ఎంతో ఉపయోగకరం

- జిల్లా కోఆర్డినేటర్ బి.మనోహర్

విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి : ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలానికి చెందిన 102 అంబులెన్స్ సేవలను జిల్లా కోఆర్డినేటర్ బి. మనోహర్ ఈరోజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనానికి సంబంధించిన రికార్డులు, నిర్వహణ, సిబ్బంది పనితీరు, అత్యవసర సేవల అందుబాటు తదితర అంశాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. భూతాయి సబ్ సెంటర్ పరిధికి చెందిన గర్భిణీ స్త్రీలు ANC చెకప్‌ల కోసం ఆసుపత్రికి వచ్చిన సందర్భంగా మొత్తం 27 మంది గర్భిణీలతో మాట్లాడి 102 సేవలపై ఫీడ్‌బ్యాక్ సేకరించారు. గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణీలు, బాలింతలు ప్రభుత్వం అందిస్తున్న 102 అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. సమయానికి ఆసుపత్రికి చేరుకోవడం ద్వారా తల్లి, శిశు ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో 102 పైలెట్లు భగత్, నవీన్ కుమార్, మహేష్‌తో పాటు 108 ఈఎంటీ సతీష్ పాల్గొన్నారు.

మహేశ్వరం గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుదాం

- బహిరంగ ప్రదేశాల్లో చెత్త వెయ్యడం నిషేధం
- బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసిన వారిపై కఠిన చర్యలు తప్పవు
- గ్రామపంచాయతీ కార్యదర్శి సుజాత

విజేత మహేశ్వరం : గ్రామ పంచాయతీ మహేశ్వరం ప్రజలందరికీ తెలియజేయు ముఖ్య గమనిక:బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయడం నిషేధం

గ్రామ పంచాయతీ మహేశ్వరం ప్రజలందరికీ తెలియజేయునది ఏమనగా మహేశ్వరం గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యత. రోడ్లపై, వీధుల్లో మరియు బహిరంగ ప్రదేశాలలో చెత్తాచెదారం వేయడం వల్ల వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంది. కావున, ప్రతి ఒక్కరూ గ్రామ పంచాయతి మహేశ్వరం విధించబడిన ఈ క్రింది నియమ, నిబంధనలను తప్పక పాటించవలసిందిగా ఆదేశించడమైనది.

* చెత్తను రోడ్లపై వేయవద్దు:
  ఇండ్ల నుండి వచ్చే తడి చెత్త మరియు పొడి చెత్తను విడివిడిగా సేకరించి, గ్రామ పంచాయతీ చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే అందించాలి.
* కఠిన జరిమానా:
  నిబంధనలను ఉల్లంఘించి ఎవరైనా బహిరంగ ప్రదేశాలలో, రోడ్ల పక్కన లేదా ఖాళీ స్థలాలలో చెత్త వేసినట్లు తెలిస్తే గ్రామంలో చెత్త వేస్తే భాహిరంగ ప్రదేశాలలో బిగించబడిన CC ఫుటేజీల ద్వారా చెత్త వేసే వారిని గుర్తించి రూ. 5000/- (ఐదు వేల రూపాయలు) జరిమానా విధించబడుతుంది.
* చట్టపరమైన చర్యలు:
  తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం / నిబంధనల ప్రకారం చెత్త వేసే వారిపై భారీ జరిమానాతో పాటు కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి.మహేశ్వరం గ్రామాన్ని స్వచ్ఛమైన, పరిశుభ్రమైన గ్రామంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ గ్రామ పంచాయతీకి సహకరించవలసిందిగా కోరడమైనది.

విజేత
మహబూబ్ నగర్
మహబూబ్ నగర్, జోగులాంబ గద్వాల, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట

అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 10వ తరగతి టాపర్లకు ఘన సన్మానం

విజేత, ఇల్లంతకుంట : అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 137ఏ ఆధ్వర్యంలో ఇల్లంతకుంట మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదివి పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను మంగళవారం ఘనంగా సన్మానించారు. మెమొంటోలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు బండారి నర్సయ్య మాట్లాడుతూ విద్యతోనే సమాజ అభివృద్ధి సాధ్యమన్నారు. రాబోయే రోజుల్లో మీరు కలలుగన్న చదువులు చదివి డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులుగా ఎదిగి సమాజ మార్పుకు కృషి చేయాలని సూచించారు. మీ చదువు మరో పది మందికి సాయపడేలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ మొదటి మెట్టులో రాణించిన మీరు అన్ని తరగతుల్లోనూ ఇదే విధంగా టాప్ ర్యాంకులు సాధించాలని కోరారు. ఇదే విధంగా ప్రతి సంవత్సరం ప్రతిభ కలిగిన విద్యార్థులను క్లబ్ ప్రోత్సహిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అలయన్స్ జిల్లా చైర్మన్ డా. ఎలగందుల శ్రీనివాస్, జిల్లా పీఆర్వో పుల్లెల శ్యామ్, జిల్లా వైస్ గవర్నర్ విద్యాసాగర్, ఇల్లంతకుంట క్లబ్ ప్రధాన కార్యదర్శి కూనబోయిన బాలరాజు, కోశాధికారి బొంగోని సత్యనారాయణ, పీఆర్వో రాజెల్లయ్య, మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య, మీడియా ఇన్‌చార్జి దయ్యాల సురేష్, సలహాదారులు మొగిల్ల బాబు, పర్శ ఐలయ్య, కీసరి కనుకయ్య, కోహెడ భాస్కర్, హెల్త్ క్యాంప్, బ్లడ్ డొనేషన్, ఐ డొనేషన్ ఇన్‌చార్జిలు రేగుల కార్తీక్, అంతటి తిరుపతి, దినేష్, కొమిరె శ్రీనివాస్, మహేష్, గడ్డం రవి, మ్యాకల ఐలయ్య, బండారి మాధవి, అంతటి సుజాత, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్లపై తక్షణ చర్యలు తీసుకోవాలి

- బ్యాటరీ రాజు మక్తల్ టౌన్ బిజెపి కార్యదర్శి

విజేత కృష్ణ : మక్తల్ నియోజకవర్గం, మాగనూరు మండలం పరిధిలోని ఓబులాపురం వాగు, దాసరిపల్లి వాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్ల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఈ టిప్పర్లు తాటిపత్రులు టార్పాలిన్ కవర్లు లేకుండా ఇసుకను రవాణా చేస్తున్నారు ఓవర్‌లోడ్‌తో, ఓవర్‌స్పీడ్‌గా రోడ్లపై నిర్లక్ష్యంగా నడుపుతున్నారు అని ఇసుక రేణువులు ఎదురుగా వచ్చే ద్విచక్ర వాహనదారుల కళ్లలో పడుతూ ప్రమాదాలకు కరణమవుతున్నాయి ఇప్పటికే పలువురు వాహనదారులు కిందపడి గాయపడిన సంఘటనలు జరిగినట్లు ప్రజలు చెబుతున్నారు స్థానికులు ప్రశ్నిస్తే టిప్పర్ డ్రైవర్లు బెదిరింపులకు దిగుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇసుక మాఫియా తమ లాభాల కోసం అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న పరిస్థితి ఏర్పడింది. అనుమతులు ఉన్న వాహనాలు మాత్రమే నిబంధనలకు లోబడి తాటిపత్రులు కప్పి రవాణా చేయాలని, అక్రమంగా నడుస్తున్న టిప్పర్లను వెంటనే సీజ్ చేసి, సంబంధిత యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు అని బిజెపి నాయకులు బ్యాటరీ రాజు తెలిపారు అలాగే నేషనల్ హైవే 167 రోడ్డుపై కృష్ణ మాగనూరు మండలం పోలీస్ వాహనాలు కానీ, మక్తల్ పోలీస్ వాహనాలు కాని ఉన్నప్పటికీ, వారి కళ్ల ముందే తాటిపత్రి లేకుండా ఇసుక మరియు బూడిద టిప్పర్లు వెళ్తున్నా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల బాధలను పట్టించుకుని వెంటనే చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు

వడ్ల కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- **ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాలతో కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల తనిఖీ**
- **మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ పర్యటన**

విజేత, చొప్పదండి : చొప్పదండి శాసన సభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా.మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ మండలంలోని వడ్ల కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లులను సందర్శించారు. కొనుగోలు కేంద్రాలను సందర్శించిన చైర్మన్ మహేష్,అధికారులతో మాట్లాడి వడ్ల కొనుగోళ్లను వేగవంతం చేయాలని సూచించారు. రైతుల సమస్యలను అర్థం చేసుకొని త్వరితగతిన పనులు జరిగేలా చూడాలనిఆదేశించారు. అనంతరం మండలంలోని రైస్ మిల్లులను విజిట్ చేసి రైస్ మిల్లర్ల యాజమాన్యం సిబ్బందితో మాట్లాడారు. దిగుమతి అవుతున్న వడ్ల బస్తాలను లారీల నుండి తొందరగా అన్‌లోడ్ చేయించి రైతులకు సహకరించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని కొనుగోళ్లలో వేగం పెంచుతామని రైతులకు అండగా మా ప్రభుత్వం ఉంటుందని అన్నారు .ఈ కార్యక్రమంలో రైతులు, మిల్లర్ల యాజమాన్యం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చిగురుమామిడిలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నాటక ప్రదర్శన

విజేత, చిగురుమామిడి : చిగురుమామిడి మండల కేంద్రం లోని రాజన్న పల్లె శ్రీ నాగరాజేశ్వరస్వామి ఆలయం వద్ద జగద్గురు, కాలజ్ఞానకర్త శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి జీవిత చరిత్ర నాటక ప్రదర్శన మే 21,22 తేదీలలో అంగరంగ వైభవంగా ప్రదర్శిస్తున్నారు కార్యక్రమ మొదటి రోజు గ్రామ సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్,సీతారాంపూర్ సర్పంచ్ గోగురు మురారెడ్డి, ఉప సర్పంచ్ కాశవేని విజయ రాజు, వార్డు మెంబర్లు పోతర్ల శివాంజనేయులు, పోతరవేని అనిల్ ఆలయ చైర్మన్ గడ్డం రామ్ రెడ్డి, సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు వలాస సుభాష్ ఎస్.బి.ఎన్ ఛానల్ ప్రతినిధి సొన్నాయిలా భరత్,నల్లవెల్లి సమ్మయ్యలు హాజరయ్యారు ఈ కార్యక్రమంలో స్వామివారి జన్మ రహస్యం, తల్లికి జ్ఞానోపదేశం చేయడం, అచ్చమాంబ వద్ద గోవుల కాయుట,కడప నవాబుకు,ఆనంద భైరవునికి, అన్నాజెయునికి కాలజ్ఞానం చెప్పుట, కాపులకు జ్ఞానోపదేశం చేయుట,పోలేరమ్మతో నిప్పు తెప్పించుట తదితర సన్నివేశాలు ప్రదర్శించారు విస్డం చారిటబుల్ ట్రస్ట్ ఎస్.బి.ఎన్ ఛానల్ ఆధ్వర్యంలో కళాకారులకు ప్రశంస పత్రాలు అందజేశారు ఈ ప్రదర్శన లో కళాకారులు చిగురుమామిడి కళాకారుల కమిటీ మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజకుమార్, కుతాడి కొమురయ్య, నిలిగొండ సదానందం, చందబోయిన పరశురాములు,నిలిగొండ కిషన్, పోలోజు కుమార్ స్వామి,అనువోజు శ్రీనివాస్, పోలోజు రమేష్, విశ్వనాథం సత్తయ్య, చొప్పదండి సుధాకర్, మల్లం బాలయ్య, మల్లం శ్రీనివాస్,లోకిని పోచయ్య, అన్వోజు వెంకటాద్రి,నిలిగొండ విష్ణువర్ధని, ముసాపూరి సంపత్ తోపాటు గాగిరెడ్డిపల్లి, ఇందుర్తి, లంబాడిపల్లె, సీతారాంపూర్,సుందరగిరి,రేకొండ,చిగురుమామిడి నవాబుపేట్ గ్రామాల కళాకారులు పాల్గొన్నారు

అగ్నిప్రమాద బాధిత రైతులకు నష్టపరిహారం అందించాలని అధికారులకు వినతిపత్రాలు అందజేత

విజేత, ఇల్లంతకుంట : మండలంలోని అనంతారం గ్రామంలో గురువారం జరిగిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన రైతులు శుక్రవారం అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.గ్రామానికి చెందిన రైతుల వరి పంటలు,వరి కుప్పలు,బోరు సామగ్రి అగ్నికి ఆహుతై తీవ్ర నష్టం వాటిల్లిందని బాధితులు తెలిపారు.ఈ సందర్భంగా తహసీల్దార్ ఆర్ సురేష్,ఎంపీడీవో శశికళ,వ్యవసాయ శాఖ ఏవో ప్రవీణ్‌లను కలిసి నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వ పరంగా తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు.అగ్నిప్రమాదంలో కైరి పరుశురాం వరి పంటతో పాటు బోరు మోటార్,విద్యుత్ వైర్లు దగ్ధమవగా,దారవేణి దేవయ్యకు చెందిన వరి కుప్ప గడ్డి,దారవేణి ఎల్లయ్యకు చెందిన రెండు వరి కుప్పలు కాలిపోయాయి.అలాగే దారవేణి శ్రీనుకు చెందిన బోరు చాటర్లు,వొల్లాల మల్లయ్యకు చెందిన బోరు పైపులు కూడా అగ్నికి ఆహుతయ్యాయి.ఆరు నెలల పాటు శ్రమించి పండించిన పంటలు క్షణాల్లో బూడిద కావడంతో తమ కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.

బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రాష్ట్ర ప్రభుత్వ విప్

విజేత కరీంనగర్ : ఇటివల మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో శివ గంగ వద్ద కోనేరు వద్ద కోనేరులో మునిగి శివ, శర్విందు,మహాన్విత ప్రమాదవశాత్తు మరణించగా శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు..

రెవెన్యూ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

విజేత, నిజామాబాద్ ప్రతినిధి : తలసేమియా పేషంట్ల కోసం ఉద్యోగ సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ద్వారా రక్తదాన శిబిరాలు నిర్వహించాలని జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి ఇచ్చిన పిలుపును పురస్కరించుకుని తెలంగాణా రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్, హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ల ఆధ్వర్యంలో శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి ఈ శిబిరాన్ని ప్రారంభించగా, పెద్ద సంఖ్యలో రెవెన్యూ ఉద్యోగులు, అసోసియేషన్ ప్రతినిధులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. తలసేమియా రోగులను ఆదుకోవాలనే తపనతో రక్తదాన శిబిరం నిర్వహించడం గొప్ప విషయమని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారిణి బి.గీత, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రమణ్ రెడ్డి, కలెక్టరేట్ ఎ.ఓ ప్రశాంత్ కుమార్, రెడ్ క్రాస్ ప్రతినిధి బుస్స ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

- **వ్యవసాయ విధానంపై రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తల అవగాహన కార్యక్రమం.**

విజేత, ఏర్గట్ల: మండలంలోని గుమిర్యాల్ గ్రామంలో 99 రోజుల "ప్రజా పాలన–ప్రగతి" ప్రణాళికలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని 29 ఏప్రిల్ 2026 నుండి 23 మే 2026 వరకు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ పంట మార్పిడి విధానం (క్రాప్ రొటేషన్) అనుసరించడం ద్వారా నేలలో పోషకాల సమతుల్యత నిలబడుతుందనీ ఒకే పంటను వరుసగా సాగు చేయడం వల్ల నేల సారం తగ్గిపోతుందని తెలిపారు. సాధారణంగా ఒకే పంటను పదేపదే వేస్తే ఆ పంటకు అవసరమైన పోషకాలు నేలలో తగ్గిపోతాయనీ పంట మార్పిడి ద్వారా భూసారం పెరిగి రైతులకు స్థిరమైన ఆదాయం లభిస్తుందనీ తెలిపారు.పంట మార్పిడి వల్ల కలిగే ముఖ్య ప్రయోజనాలు నేల సారం మెరుగుపడుతుందనీ, కీటకాలు ,వ్యాధుల ప్రబలత తగ్గుతుందనీ తద్వారా ఎరువుల వినియోగం తగ్గి పంటల దిగుబడి పెరిగి రైతులకు స్థిరమైన ఆదాయం లభిస్తుందన్నారు. పంట మార్పిడి పాటించడం ద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడడమే కాకుండా, పర్యావరణానికి హాని లేకుండా సుస్థిర వ్యవసాయం సాధ్యమవుతుందని రైతులు తమ భూమి పరిస్థితులు, నీటి లభ్యత ,మార్కెట్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని సరైన పంట మార్పిడి పద్ధతిని అనుసరించాలనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో డా. ఎం. శ్వేత, శాస్రవేత్త, కెవికె, రుద్రూరు,సర్పంచ్ దేశబోయిన జమున సంజీవ్, , గడ్డం శ్రీనివాస్ రెడ్డి గుమ్మిర్యల్, పి. ఎ సి .ఎస్ చైర్మన్ తాళ్ళ రాంపూర్ ,మండల వ్యవసాయాధికారి వైష్ణవ్, వ్యవసాయ విస్తరణాధికారి సాయి సచిన్, గుమ్మిర్యాల్ గ్రామ అభ్యుదయ రైతులు పాల్గొన్నారు

అట్టహాసంగా ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి వేడుక

- **సమిష్టి కృషితో సత్వర ప్రగతి సాధిద్దామని ఎమ్మెల్యేల పిలుపు**
- **స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు విధులు, అధికారాలపై కలెక్టర్ దిశానిర్దేశం**

విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా శుక్రవారం నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా స్థాయి సమావేశాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి, నగర మేయర్ ఉమారాణి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, దిలీప్ కుమార్, డీఆర్ఓ గీత, అన్ని శాఖల అధికారులు, సర్పంచ్ లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. జయజయహే తెలంగాణా గేయాలాపనతో సమావేశానికి శ్రీకారం చుట్టి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని చదివి వినిపించారు. వివిధ శాఖల జిల్లా అధికారులు తమతమ శాఖల ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి నివేదిక చదివి వినిపించారు. పంట రుణాల మాఫీ, రైతు భరోసా, రైతు బీమా, సన్నాలకు బోనస్ చెల్లింపు, ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు, కళ్యాణ లక్షి , షాదీ ముబారక్, రేషన్ కార్డుల పంపిణీ, గృహజ్యోతి, చేయూత పెన్షన్లు, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు తదితర పథకాల అమలు వల్ల జిల్లాలో ప్రయోజనం పొందుతున్న లబ్దిదారుల వివరాలను వెల్లడించారు. వచ్చే విద్యా సంవత్సరం జూన్ 12వ తేదీ నుండి ప్రభుత్వం నూతనంగా అమలు చేయనున్న అల్పాహారం పథకం, ఇంటర్మీడియట్ కాలేజీలలో సైతం మద్యాహ్న భోజనం అమలు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు, తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు తదితర అంశాల గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, గడిచిన రెండున్నర సంవత్సరాలలో జరిగిన ప్రగతి, ఇకముందు చేపట్టబోయే అభివృద్ధి గురించి ప్రజలకు తెలియజేస్తూ పాలనలో వారిని భాగస్వాములు చేయాలనే సంకల్పంతో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. 99 రోజుల స్పష్టమైన కార్యాచరణతో గ్రామ స్థాయి నుండి, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు సమావేశాలు నిర్వహించడం ద్వారా క్షేత్రస్థాయిలో అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన పెంపొందించాలన్నదే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పరస్పర సమన్వయంతో వ్యవహరిస్తూ, ప్రజలను భాగస్వాములు చేసి సమిష్టిగా కృషి చేసినప్పుడే సత్వర ప్రగతి సాధ్యపడుతుందని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు పంట మార్పిడి దిశగా దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. పంటల సాగులో క్రిమిసంహారక మందుల వాడకాన్ని తగ్గించి, సేంద్రీయ ఎరువుల వినియోగాన్ని పెంచాలని, తద్వారా ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించినవారు అవుతారని అన్నారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి మాట్లాడుతూ, అనేక ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పేదల అభ్యున్నతే ధ్యేయంగా పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. నిరుపేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయాలనే తపనతో మొదటి విడతలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేశారని, త్వరలోనే రెండవ విడతగా ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయనుందని, నిబంధనలను సైతం సడలించడం జరిగిందని వివరించారు. రైతులను ఆదుకోవాలనే కృత నిశ్చయంతో కొనుగోలు కేంద్రాలను విరివిగా ఏర్పాటు చేసి వరి ధాన్యం, ఇతర వ్యవసాయ ఉత్పత్తులను సేకరించడం జరిగిందని గుర్తు చేశారు. మండుటెండలను సైతం లెక్క చేయకుండా జిల్లాలో అధికార యంత్రాంగం 7లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసిందని, చక్కటి సమన్వయం, సమిష్టి కృషితోనే ఇది సాధ్యమయ్యిందని అభినందించారు. రైతులు కూడా సంప్రదాయ వరి సాగుకు బదులు అధిక లాభాలను అందించే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని పిలుపునిచ్చారు. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతూ, ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా కృషి జరగాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన వారందరికి చేరినప్పుడే ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుందని, ఈ దిశగా అధికారులు అంకితభావంతో కృషి చేయాలని అన్నారు. ప్రత్యేకించి నిజామాబాద్ నగరంలో అసంపూర్తి పనులను త్వరితగతిన పూర్తి చేసేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు, డబుల్ బెడ్ రూమ్ ల కేటాయింపు విషయంలోనూ అర్బన్ సెగ్మెంట్ పై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు తమ హక్కులు, బాధ్యతలను గుర్తెరిగి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని కోరారు. ప్రత్యేకించి మహిళా సర్పంచ్ లు, కార్పొరేటర్ లు, కౌన్సిలర్లు సమర్ధవంతంగా పని చేస్తూ, తమకు లభించిన అవకాశాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, కుటుంబ సభ్యుల జోక్యానికి తావులేకుండా చూసుకోవాలని హితవు పలికారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల గౌరవానికి భంగం వాటిల్లకుండా జిల్లా యంత్రాంగం తరపున కృషి చేస్తామని భరోసా కల్పించారు. ప్రజలకు ఉపయుక్తంగా నిలిచే పనులను చేపట్టి, సకాలంలో అవి పూర్తయ్యేలా చొరవ చూపాలని, నిధులను పూర్తి స్థాయిలో సక్రమంగా వినియోగం అయ్యేలా చూడాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పెన్షన్లు, రేషన్ కార్డులు, బీమా పథకాల ద్వారా అర్హులైన వారు లబ్ది పొందేలా చొరవ చూపాలన్నారు. నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, డిప్యూటి మేయర్ సల్మా తహ్ సీన్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

విజేత
నిజామాబాద్
నిజామాబాద్, కామారెడ్డి

ట్రాన్స్ ఫార్మర్ రాగి తీగల చోరికి పాల్పడుతున్న దొంగల ముఠా అరెస్టు

- **ఐదుగురి అరెస్టు**
- **80 కిలోల రాగి తీగలు స్వాధీనం**

విజేత, నిజామాబాద్ ప్రతినిధి : విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ లను ధ్వంసం చేసి రాగీ తీగలను చోరి చేసిన అంతర్ జిల్లా ట్రాన్స్ ఫార్మర్ దొంగలను అరెస్టు చేసినట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు.శుక్రవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సీపీ మాట్లాడుతూ నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాలో ట్రాన్స్ ఫార్మర్ లు ధ్వంసం చేసి అందులో కాపర్ చోరికి పాల్పడుతున్నా ఐదుగురు కాపర్ తీగల దొంగలను, వాటిని కొనుగోలు చేసిన ఇద్దరు స్క్రాప్ వ్యాపారులని అరెస్టు చేయగా,మరో ఇద్దరు పరారీలో ఉన్నారని వెల్లడించారు. ఈనెల 21 న సాయంత్రం 5 గంటల సమయం లో రెంజల్ ఎస్ఐ తన సిబ్బందితో కలిసి సాటాపూర్ బైపాస్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా ఐదుగురు వ్యక్తులు మూడు మోటార్ సైకిల్ లపై అనుమానస్పదంగా కనిపించడంతో పోలీసులను చూసి పారిపోయేందు కు ప్రయత్నించారు. వాళ్లను పట్టుకొని తనిఖీ చేయగా వల్ల వద్ద ఒక గన్ని బ్యాగ్ లో ట్రాన్స్ ఫార్మర్ కాపర్ కాయిల్స్ లభించింది. వాళ్ళను విచారించగా మెదక్ జిల్లా కేంద్రంలోని నర్సి ఖేడ్ డబుల్ బెడ్ రూం ప్రాంతానికి చెందిన వనం సాయిలు, జగన్నాధం సారయ్య అలియాస్ శ్రీనివాస్, మెదక్ పట్టణంలోని ఫతేనగర్ కు చెందిన ధన శ్రీ కిరణ్, మెదక్ జిల్లా నారాయణఖేడ్ శాంతినగర్ కు చెందిన దాసరి పోచయ్య , బోధన్ పట్టణంలోని హన్మంత్ ఖేడి కి చెందిన వనం పోశెట్టి లు ముఠాగా ఏర్పడి గత రెండు సంవత్సరాల కాలంలో మొత్తం(64) ట్రాన్స్ ఫార్మర్లు డ్యామేజ్ చేసి వాటి కాపర్ కాయిల్ లను దొంగతనం చేసినట్లు వెల్లడించారు. అందులో నిజామాబాద్ జిల్లా లో రెంజల్ , బోధన్ రూరల్ , బోధన్ టౌన్ , వర్ని, కోటగిరి , నిజామాబాద్ రూరల్ , మోపాల్ , డిచ్ పల్లి , జక్రాన్ పల్లి , ఇందల్వాయి ఏరియాలలో మొత్తం 38 ట్రాన్స్ ఫార్మర్ కాపర్ ఆయిల్స్ దొంగతనాలు చేసినట్లు సీపీ తెలిపారు. కామారెడ్డి జిల్లా లో కామారెడ్డి, బాన్సువాడ, పిట్లం , మద్నూర్ , భిక్నూర్ , యెల్లారెడ్డి , నాగిరెడ్డిపేట , పెద్ద కొడపగల్ ఏరియాలలో మొత్తం 20 ట్రాన్స్ ఫాlర్మర్ కాపర్ కాయిల్స్ దొంగతనాలు, మెదక్ జిల్లా లో మెదక్ రూరల్, చేగుంట మరియు వెల్దుర్తి ఏరియాలలో మొత్తం 04 ట్రాన్స్ ఫార్మర్ కాయిల్స్ దొంగతనాలు చేశారు. సిద్దిపేట జిల్లా లో అక్కన్నపేట ఏరియా మొత్తం2 ట్రాన్స్ఫార్మర్ కాపర్ కాయిల్స్ దొంగతనాలు చేసినారు. దొంగతనం చేసిన కాపర్ కాయిల్లను స్క్రాప్ వ్యాపారులు బోధన్ రాకాసిపేట కు చెందిన సయ్యద్అక్బర్ హుస్సేన్, నిజామాబాద్ గూపన్ పల్లికి చెందిన షేక్ మహబూబ్, మెడ్చల్ జిల్లా కలకాల గ్రామానికి చెందిన మాలప్ప మాస్టర్, మెడ్చల్ జిల్లా అత్వేల్లికి చెందినతాయప్ప దంగల్ లకు విక్రయించి సొమ్ము చేసుకున్నారు. అందులో సయ్యద్ అక్బర్ హుస్సేన్, షేక్ మహబూబ్ లనుపట్టుకోగా, మాలప్ప మాస్టర్, తాయప్ప దంగల్ లు పరారీలో ఉన్నారని తెలిపారు. వారి వద్దనుంచి 80 కిలోల రాగి తీగలు, మూడు బైకులు, 4 మొబైల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసును చేదించడంలో బోదన్ ఎసీపీ పి . శ్రీనివాస్ , సిసిఎస్ ఎసిపి మస్తాన్ అలీ, నిజామాబాద్ సీసీఎస్ సీఐ సాయినాథ్, ఎస్ ఐ లు చంద్రమోహన్ (రెంజల్) , మచ్చేందర్ రెడ్డి (బోధన్ రూరల్) విట్టల్ (సీసీస్ ఎస్ఐ) సిబ్బందిని అభినందించారు.

కలెక్టరేట్ లో భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు

విజేత, నిజామాబాద్ ప్రతినిధి : దళిత మహిళలు, విద్యార్థుల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన ఎం.భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి కలెక్టర్ ఇలా త్రిపాఠి పూలమాల వేసి నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేసి జయంతి ఉత్సవానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, దళితుల అభ్యున్నతికి దళిత మహిళల విద్యార్జన కోసం భాగ్యరెడ్డి వర్మ ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. భాగ్యరెడ్డి వర్మ 1906–1933 మధ్య హైదరాబాదు సంస్థానంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశారని అన్నారు. భాగ్యరెడ్డి వర్మ అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారిణి రజిత, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చేపల ఫారం ఫండ్ పనులను పరిశీలించిన ఎంపిడివో లతీఫ్ ఖాన్

విజేత, రామసముద్రం:
మండలంలోని అరికల స్వర్ణ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని శుక్రవారం ఎంపి డివో లతీఫ్ ఖాన్ సంద ర్శించి చేపల పెంపకం ఫారం ఫండ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు నమోదు రిజిస్టర్లను పరిశీలించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న వివి ధ సర్వేల ప్రగతి పై పంచాయతీ సెక్రటరీ మధుకర్ రెడ్డి సిబ్బంది తో సమీక్షించారు. అరికల గ్రామ పంచాయతీలో డోర్ టూ డోర్ గ్యారేజ్ కలెక్షన్ ఐ వి ఆర్ కాల్స్, ఇంటింటి సర్వే,పెండింగ్ లో ఉన్న పన్ను బకాయిలను తక్షణమే వసూలు చేయాలని పంచాయతీ, గ్రామాల్లో పారిశుధ్యం పనులు చేపట్టాలని ప్రజలు సమస్యలు అడిగిన వెంటనే పరిష్కరించాలని కార్యదర్శికి సిబ్బందికి తెలియజేసారు .ఈ సమావేశంలో ఎంపిడిఓ లతీఫ్ ఖాన్ పంచాయతీ కార్యదర్శి మధుకర్ రెడ్డి,స్వర్ణ గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పేటలో ఘనంగా నూతన వస్త్రబహుకరణ వేడుక

- ముఖ్య అతిథిగా యువ నాయకులు మండలనేని చరణ్ తేజ



విజేత చిలకలూరిపేట : పట్టణంలోని బొందిలిపాలెంలో షేక్ వారి స్వగృహంలో గురువారం చిరంజీవులు షాఫియా, సోఫియాలకు నూతన వస్త్రబహుకరణ వేడుకను కుటుంబ సభ్యులు ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈ శుభకార్యానికి పట్టణ ప్రముఖ యువ నాయకులు, ప్రదాత అయిన మండలనేని చరణ్ తేజ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వేడుకకు విచ్చేసిన ఆయనకు కుటుంబ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చరణ్ తేజ చిన్నారులను ఆశీర్వదించి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దలు, స్నేహితులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని పిల్లలకు తమ ఆశీస్సులు అందజేశారు.

ఏజెన్సీ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా - ఎమ్మెల్సీ గోపి మూర్తి

విజేత, బుట్టాయగూడెం : ఉభయ గోదావరి జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ బొర్రా గోపీ మూర్తి ఏజెన్సీ మండలాల పర్యటనలో భాగంగా బుట్టాయిగూడెం వచ్చిన సందర్భంలో వారు ఆదివాసి టీచర్స్ అసోసియేషన్(ఎటిఎ) నాయకులను మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా ఏజెన్సీ ప్రాంతంలోని ట్రైబల్ వెల్ఫేర్,మండల పరిషత్,జిల్లా పరిషత్ యాజమాన్యాలలోని అనేకమైన సమస్యలను ఎమ్మెల్సీ కి విన్నవించడం జరిగింది.ఇందులో ప్రధానంగా ట్రైబల్ వెల్ఫేర్ లో ఇటీవల అప్గ్రేడ్ అయిన భాషాపండితులు మరియు వ్యాయామ ఉపాధ్యాయుల పొజిషన్ ఐ.డి.ల పురోగతి గురించి తెలుసుకోవడం,గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల రేషనలైజేషన్ పేరిట కొన్ని పాఠశాలల స్థాయిని తగ్గించడం వలన జరిగే భవిష్యత్ పరిణామాలు వివరించడం,ఆశ్రమ పాఠశాలల్లో నిర్బంధంగా చేయిస్తున్న నైట్ స్టడీ అవర్స్ మరియు టర్న్ డ్యూటీస్ వలన ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు,షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం ప్రాముఖ్యతను వివరించడం,ఏజెన్సీ ప్రాంతంలోని మండల పరిషత్ యాజమాన్యంలో 30 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలను మోడల్ ప్రైమరీ పాఠశాలలుగా గుర్తించి వాటికి పి.ఎస్ .హెచ్ .యం పోస్టులు మంజూరు చేయడం మరియు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల్లో అనేక సంవత్సరాలుగా సి ఆర్ టి లుగా పనిచేస్తున్న వారికి ఉద్యోగ భద్రత కల్పించుటకు ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేయాలని ఇలా అనేకమైన సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్ళడం జరిగింది. సమస్యలను సావధానంగా విన్న ఎమ్మెల్సీ గోపి మూర్తి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తెల్లం రాములు,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సోదెం రాజు,రాష్ట్ర కార్యదర్శి ఇరపా సూర్యచంద్రరావు,ఏలూరు జిల్లా అధ్యక్షులు సరియం నాగేశ్వరరావు,జిల్లా ఉపాధ్యక్షులు తెల్లం గంగరాజు మరియు జిల్లా కార్యదర్శి మల్లం శ్రీను పాల్గొన్నారు ,

మామిడి పండ్ల విక్రయ కేంద్రాలు, గోదాములు, పండ్ల దుకాణాలలో ఫుడ్ ఇన్స్పెక్టర్ ఆకస్మిక తనిఖీ

- గెజిటెడ్ ఫుడ్ ఇన్స్పెక్టర్ ఎ.ఎస్.ఆర్. రెడ్డి

విజేత, భీమవరం : భీమవరం పట్టణంలో జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఆహార భద్రత శాఖ ఆధ్వర్యంలో మామిడి పండ్ల విక్రయ కేంద్రాలు, గోదాములు మరియు పండ్ల దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించబడినవి. ఈ తనిఖీల సందర్భంగా వ్యాపారులకు రసాయనాలు ఉపయోగించి కృత్రిమంగా పండించిన మామిడి పండ్లను విక్రయించరాదని కఠిన హెచ్చరికలు జారీచేయడమైనది. ముఖ్యంగా కాల్షియం కార్బైడ్ వంటి హానికర రసాయనాలతో పండ్లు పండించడం ప్రజల ఆరోగ్యానికి ప్రమాదకరమని వారికి వివరించి అవగాహన కల్పించబడినది. ప్రజలకు నాణ్యమైన మరియు సురక్షితమైన ఆహార పదార్థాలు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని అధికారులు చెప్పినారు. వినియోగదారుల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా అనుమానాస్పదంగా ఉన్న మామిడి పండ్ల నమూనాలను సేకరించి, ప్రయోగశాలకు పరీక్షల నిమిత్తం పంపించడం జరిగినది. పరీక్షల ఫలితాల ఆధారంగా ఆహార భద్రత చట్టాల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడతాయని తెలియజేయడమైనది. అలాగే ప్రజలు సహజసిద్ధంగా పండిన పండ్లను మాత్రమే కొనుగోలు చేయాలని, కృత్రిమంగా పండించిన పండ్లను గుర్తించిన పక్షంలో సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరడమైనది.

కూటమితోనే పేదల ఆరోగ్య భద్రతతోట సీతారామలక్ష్మి

విజేత, భీమవరం : భీమవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎంపీ తోట సీతారామలక్ష్మి ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ముఖ్యమంత్రి ఆర్థిక సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న 24 మంది లబ్ధిదారులకు 14 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం నియోజకవర్గ ప్రజల నుండి అర్జీ వినతి పత్రాలు స్వీకరించి మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి చంద్రబాబు ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి భద్రత కల్పిస్తూ వారు చేయించుకున్న శాస్త్ర చికిత్సలకు ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నారని తెలిపారు. ఆర్థిక లోటు ఉన్న పేదల సంక్షేమ అభివృద్ధికి ప్రాధాన్యత నిస్తూ కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి త్వరలోనే పెన్షన్లు మంజూరు అయ్యేలా కృషి చేస్తామన్నారు. టిడిపి రాష్ట్ర మాజీ కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి ఆర్థిక సహాయ నిధి నుండి అత్యధిక శాతం ఆర్థిక సహాయం అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఏఎంసీ చైర్ పర్సన్ కలిదిండి సుజాత రామచంద్రరాజు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు ప్రతి శుక్రవారం నియోజకవర్గ కార్యాలయం నిర్వహించే ప్రజా దర్బార్ లో అర్జీలు సమర్పిస్తున్నారని ప్రతి అర్జీ పై సత్వర పరిష్కారం కోసం కృషి చేస్తున్నామన్నారు. ఎ.ఏం.సీ మాజీ చైర్మన్ ఇందుకూరి రామలింగరాజు మాట్లాడుతూ నియోజకవర్గ నలుమూలల నుంచి వచ్చిన ప్రజాల సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తూ వచ్చినవారికి వారికి భోజన వసతి ఏర్పాటు చేసిన నియోజకవర్గ ఇన్చార్జ్ తోట సీతారామలక్ష్మి ని అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు ఉప్పులూరి చంద్రశేఖర్ పామర్తి వెంకటరామయ్య ఎండి షబీనా భీమవరం పట్టణ టిడిపి అధ్యక్ష కార్యదర్శులు మద్దుల రాము చెల్లబోయిన గోవింద్ వీరవాసరం మండల అధ్యక్ష కార్యదర్శులు కొల్లేపర శ్రీనివాస్ వీరవల్లి శ్రీనివాస్ భీమవరం మండల టిడిపి అధ్యక్ష కార్యదర్శులు కొయ్యల గడ్డ గణపతి కోళ్ల సీతారాం. మాజీ కౌన్సిలర్లు మెంటే గోపి ఎద్దు ఏసుపాదం గూడూరి రామకృష్ణ బొక్క చంద్రమోహన్ విజ్జురోతు రాఘవులు క్లస్టర్ ఇన్చార్జులు నేదునూరి గంగాధర్ తిలక్ పడమట సోమేశ్వరరావు పాల శ్రీరామదాసు తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల నాగబాబు జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు మాదాసు కనకదుర్గ ఉపాధ్యక్షురాలు సయ్యద్ నశిమా బేగం దాసాంజనేయ స్వామి దేవాలయ ధర్మకర్త గంధం రాధా కుమారి పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు గొలగాని రమేష్ ఉపాధ్యక్షుడు చెరుకు తిరుపతి రావు పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు అంబల్ల జోగేశ్వరి టిడిపి నాయకులు ఎస్కే రజియా బేగం మరపట్ల శ్యాంబాబు షేక్ రబ్బాని ఎండి ఫిరోజ్ అనపర్తి కృష్ణ ప్రసాద్ పులూరి పూర్ణచంద్ర జోషి బొక్క శ్రీను రేవు వెంకన్న ఆదిరెడ్డి గంగారాం నక్కరాజు గోవింద్ వలవల ఆదిలక్ష్మి నియోజకవర్గ ప్రజలు, టిడిపి గ్రామ వార్డు కమిటీల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కిశోరి వికాసం సమ్మర్ క్యాంప్ లో భాగంగా బాలికలకు ఆర్థిక నిర్వహణ అంశంపై ప్రత్యేక అవగాహన సదస్సు

విజేత, భీమవరం : మహిళాభివృద్ధి శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఐ.సీ.డి.ఎస్ ప్రాజెక్ట్ భీమవరం పరిధిలో నిర్వహిస్తున్న కిశోరి వికాసం సమ్మర్ క్యాంపులో భాగంగా "ఆర్థిక నిర్వహణ"అంశంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం ప్రాజెక్టు పరిధిలో అన్ని సచివాలయలో నిర్వహించారు.కొవ్వాడ పుంత గ్రామంలో జరిగిన కార్యక్రమం లో సీడీపీఓటి.కె.వి.లక్షి కాంతం చైల్డ్ ప్రోటక్షన్ ఆఫీసర్ బి నెహమ్య సూపర్వైజర్ షాహీదా మరియు పేదపేట పరిధిలో సూపర్వైజర్ అనీల్ కుమారి మాట్లాడుతూ ఈ కార్య క్రమంలో బాలికలకు డబ్బువిలువ, పొదుపు అలవాటు,అవసరాలు మరియు కోరికల మధ్య తేడా, ఖర్చులను సమర్థవంతంగా నియంత్రించే విధానం గురించి సీడీపీఓ వివరించారు.అదేవిధంగా సూపర్వైజర్ అనీల్ కుమారి షాహీదా మరియు నెహమ్య చిన్న వయస్సు నుంచే పొదుపు చేయడం ద్వారా భవిష్య త్తులో ఆర్థికంగా స్వావలం బన సాధించవచ్చని తెలిపారు.ప్రతిరోజు ఖర్చులను నమోదు చేసుకోవడం, అనవసర ఖర్చులను తగ్గించడం, లక్ష్యాలకు అనుగుణంగా ఆర్థిక ప్రణాళిక రూపొందించు కోవడంవంటి అం శాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బాలికలు ఉత్సాహం గా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.అధికారులు, సిబ్బంది బాలికలకు ఆర్థిక క్రమశిక్షణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు.

జీలుగుమిల్లి మండలంలో దొంగల సంచారం

విజేత జీలుగుమిల్లి : ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం పరిధిలో ఇటీవల రాత్రి వేళల్లో అనుమానాస్పద వ్యక్తుల సంచారం పెరిగినట్లు సమాచారం అందడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు, గ్రామ పెద్దలు మరియు పోలీస్ శాఖ హెచ్చరించారు.ముఖ్యంగా గ్రామాల్లో రాత్రి సమయంలో ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లే వారు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కొత్త వ్యక్తులు గ్రామాల్లో తిరుగుతున్నట్లు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.రాత్రి వేళల్లో గ్రామాల్లో పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ప్రజలు అపరిచిత వ్యక్తులను నమ్మవద్దని, అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే గ్రామ పెద్దలు లేదా పోలీసులకు తెలియజేయాలని కోరారు.ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం, బంగారం మరియు నగదు భద్రంగా ఉంచుకోవడం, రాత్రి సమయంలో ఒంటరిగా బయట తిరగకుండా ఉండడం వంటి జాగ్రత్తలు పాటించాలని సూచించారు.గ్రామ ప్రజల సహకారంతోనే దొంగతనాలను అరికట్టగలమని పోలీసులు పేర్కొన్నారు.

Printed , published and owned by Dr.B.ANIL KUMAR ,@ 407 tharnaka, Hyderabad, Telangana state.Published at DAIWIK PUBLICATIONS Pvt.Ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , warangal dist.telangana state , Editor Dr.B.ANILKUMAR ,RNI TELTEL/2021/81079,cell : 7702866885 , vijethatelugudaily@gmail.com.

చేస్తున్న మంచి... సాధించిన ప్రగతిని ప్రజల మనసుల్లో నాటుకుపోయేలా చేయండి : ప్రత్తిపాటి

- ప్రత్యక్ష మహానాడుకు తీసిపోని విధంగా హైబ్రిడ్ మహానాడు విజయవంతం కావాలి
- సూపర్ 6 పథకాలతో పాటు.. మన నాయకత్వం సాధించిన పెట్టుబడులు. వచ్చిన పరిశ్రమలపై ప్రజలకు అవగాహన కల్పించండి
- ముఖ్యమంత్రి చంద్రబాబు మహానాడు సందేశం.. లోకేశ్ ప్రసంగంపై ప్రజల్లో చర్చ జరిగేలా చూడండి
- క్లస్టర్ ఇన్ ఛార్జులు, టీడీపీ నాయకులకు ప్రత్తిపాటి దిశానిర్దేశం.

విజేత చిలకలూరిపేట : అధికారంలోకి వచ్చినప్పటినుంచి చేసిన మంచి, సాధించిన ప్రగతిని ప్రజల మనసుల్లో నాటుకుపోయేలా చేయాలని, కేవలం రెండేళ్లలోనే రెండు దశాబ్దాల అభివృద్ధిని చంద్రబాబు నాయకత్వంలోని కూటమిప్రభుత్వం రాష్ట్రానికి అందించిందనే సత్యం ప్రతి ఒక్కరికీ తెలియాలని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు.శుక్రవారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ క్లస్టర్ ఇన్ ఛార్జులు, టీడీపీ ప్రధాన నాయకులతో హైబ్రిడ్ మహానాడు విజయవంతంపై చర్చించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా తలెత్తిన ఆర్థిక సంక్షోభాన్ని గమనించి, ప్రధాని మోదీ సూచించిన విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో పొదుపు చర్యలకు శ్రీకారం చుట్టారని ప్రత్తిపాటి చెప్పారు. దేశ హితం కోసమే టీడీపీ అధినాయకత్వం త్వరలో నిర్వహించే మహానాడును వర్చువల్ గా నిర్వహించాలని నిర్ణయించిందన్నారు. ఎలాంటి హంగులు, ఆర్భాటాలు లేకపోయినా.. మహానాడు నిర్వహణ ఉత్సాహానికి ఏమాత్రం తీసిపోని విధంగానే టీడీపీ శ్రేణులు ప్రజలకు తమ సందేశాన్ని అందించాలన్నారు. వర్చువల్ మహానాడు వీక్షణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, కార్యక్రమానికి హాజరయ్యే టీడీపీ అభిమానులు, కార్యర్తలతో పాటు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ప్రత్తిపాటి స్థానిక నాయకుల్ని ఆదేశించారు. రెండు రోజులకు సరిపడా వసతి, భోజన ఏర్పాట్లలో ఎలాంటి లోపం లేకుండా చూడాలన్నారు. పట్టణంతో పాటు.. మండల కేంద్రాలు, గ్రామ పార్టీ కార్యాలయాల వద్ద భారీ ఎల్ ఈడీ స్క్రీన్స్ ఏర్పాటు చేసి, ప్రజలు మహానాడు వీక్షించేలా చూడాలన్నారు. టీడీపీ అధినేత. మన నాయకుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు సందేశం, లోకేశ్ ప్రసంగంపై ప్రజల అలోచనలు, అభిప్రాయాల్ని కేడర్ తెలుసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. సూపర్ 6 హామీల అమలు తోపాటు.. 23 నెలల్లో రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు. చంద్రబాబు, లోకేశ్ లు శ్రమించి తీసుకొచ్చిన జాతీయ అంతర్జాతీయ సంస్థలు. వాటివల్ల కలిగే ప్రయోజనాల్ని ప్రజలకు, ముఖ్యంగా యువతకు వివరించాల్సిన బాధ్యత క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్ ఛార్జులపైనే ఉందని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.సమావేశంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, పట్టణ అధ్యక్షులు, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, క్లస్టర్ ఇంచార్జీలు, పట్టణ, మండల, వివిధ హోదాలలో ఉన్న నాయకులు, పాల్గొన్నారు.

రోడ్ల పైన, షాపులు ముందు ఇష్టాను సారం చెత్తను వేస్తే అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలి

- ఇంచార్జి జిల్లా కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

విజేత, నరసాపురం : నరసాపురం పట్టణంలోని పంజా సెంటర్ ప్రాంతాన్ని ఇన్‌చార్జి జిల్లా కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కూరగాయల దుకాణాల వద్ద రోడ్డుపై కుళ్లిపోయిన కూరగాయలు, ప్లాస్టిక్ కవర్లు మరియు ఇతర వ్యర్థాలు చిందరవందరగా పడివుండటాన్ని గమనించిన ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కూరగాయల దుకాణ యజమానిని పిలిపించి పరిశుభ్రతపై నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల మండలించిన ఇన్‌చార్జి కలెక్టర్, దుకాణాల వద్ద ఇష్టానుసారంగా చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు పారవేయడం వలన పరిసరాలు కాలుష్యానికి గురై ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందని హెచ్చరించారు. దుకాణాలలో ఏర్పడే చెత్తను ఒకేచోట సేకరించి, మున్సిపల్ సిబ్బందికి అప్పగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్లపై మరియు ఆరుబయట చెత్త వేయడం వలన ఈగలు, దోమలు పెరిగి దుర్వాసన వ్యాపిస్తుందని, తద్వారా ప్రజలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. పట్టణ పరిశుభ్రత పరిరక్షణలో ప్రతి వ్యాపారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అదేవిధంగా సమీపంలోని ఒక ఎలక్ట్రికల్ షాప్ వద్ద కూడా ప్లాస్టిక్ వ్యర్థాలు పడివుండటాన్ని గమనించిన ఆయన, మరోసారి ఇటువంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు అపరాధ రుసుములు విధిస్తామని హెచ్చరించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పశువుల కోసం ఏర్పాటు చేసిన మంచినీటి తొట్టెలో కూడా ప్లాస్టిక్ వ్యర్థాలు ఉండటాన్ని గమనించిన ఇన్‌చార్జి కలెక్టర్ వెంటనే వాటిని తొలగించి పరిశుభ్రంగా నిర్వహించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజా ఆరోగ్యం మరియు పర్యావరణ పరిరక్షణ విషయంలో ఎటువంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు.ఈ సందర్భంలో నరసాపురం మండల తహసీల్దార్ ఐ.సత్యనారాయణ, తదితర, అధికారులు పాల్గొన్నారు.

గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ స్థలాల పరిశీలన

విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:
తాడేపల్లిగూడెం మండల పరిధిలో ప్రతిపాదిత గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి సంబంధించి సాధ్యసాధ్యాలపై ప్రారంభ స్థాయి పరిశీలన (ప్రీ-ఫీజిబిలిటీ స్టడీ) చేపట్టేందుకు ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియాకు చెందిన చెన్నై ప్రాంతీయ కార్యాలయం నుంచి వచ్చిన ఆరుగురు సభ్యుల మల్టీ-డిసిప్లినరీ బృందం గురువారం వెంకటరామన్నగూడెం, జగ్గన్నపేట గ్రామాల్లో పర్యటించింది.ఈ పర్యటనలో స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బోలిశెట్టి శ్రీనివాస్, తాడేపల్లిగూడెం ఇంచార్జి ఆర్డీఓ ప్రవీణ్ వీణ్ కుమార్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గీతాంజలి, మండల తహసీల్దార్ టి.రాజరాజేశ్వరి, అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రతిపాదిత విమానాశ్రయ స్థలాలను ఎయిర్‌పోర్ట్ అథారిటీ బృందం క్షుణ్ణంగా పరిశీలించింది. భౌగోళిక పరిస్థితులు, భూసేకరణకు అనుకూలత, రవాణా అనుసంధానం, వాతావరణ పరిస్థితులు, భవిష్యత్ విస్తరణ అవకాశాలు, సమీప ప్రాంతాల్లో ఎత్తైన నిర్మాణాలు, హైటెన్షన్ విద్యుత్ లైన్లు వంటి సాంకేతిక అంశాలపై సమగ్రంగా అధ్యయనం నిర్వహించారు. ప్రతిపాదిత ప్రాంతంలో విమానాశ్రయ నిర్మాణానికి అనువైన పరిస్థితులు ఉన్నాయా అనే దానిపై ప్రాథమిక సమాచారాన్ని అధికారులు సేకరించారు. అలాగే భూభాగ స్వరూపం, పరిసర గ్రామాల పరిస్థితులు, కనెక్టివిటీ, రహదారి సదుపాయాలపై కూడా పరిశీలనలు చేపట్టారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బోలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ తాడేపల్లిగూడెం

ప్రాంతంలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుతో ప్రాంతీయ కనెక్టివిటీ గణనీయంగా మెరుగుపడుతుందని తెలిపారు. విమానాశ్రయం ద్వారా పారిశ్రామిక, వాణిజ్య, వ్యవసాయ పర్యాటక రంగాల అభివృద్ధికి ఊతం లభిస్తుందని, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు విస్తృతంగా పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధికి ఈ ప్రాజెక్ట్ కీలకమైలురాయిగా నిలుస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ ప్రాజెక్ట్‌పై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. పరిశీలన అనంతరం ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (AAI) బృందం సేకరించిన వివరాల ఆధారంగా సమగ్ర నివేదికను సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు అధికారులు తెలిపారు.కార్యక్రమంలో గ్రామ సర్వేయర్లు, విఆర్వోలు, రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాత్రి అయితే చాలు ఆ రోడ్లో భక్తులపై అరాచకాలు

విజేత రావులపాలెం : డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం మండల పరిధిలో రావులపాడు గ్రామ పంచాయతీ శివారు రావులపాడు వంతెన నుండి వాడపల్లి వేంకటేశ్వర స్వామి దేవస్థానానికి అధిక సంఖ్యలో వెళ్ళే భక్తులకు రహదారి లో భద్రత లేకపోవడమే కాక అదే రోడ్ లో అల్లరి మూకలు సాయంత్రం అయినప్పటికీ రోడ్డుపైనే ఆటోలు కార్లు అడ్డంగా ఆపి మందు తాగుతూ వెళ్ళే భక్తులను తీవ్ర ఇబ్బందులకు గురిచేయడం అంతే కాకుండ ఈ రహదారి కి ఇరువైపుల నివసించే ప్రజలు రోడ్ మీదే వారి వాహనాలను పార్క్ చేసి తరచూ వెళ్ళే వారికి వచ్చేవారికి ట్రాఫిక్ ఇబ్బంది కలుగుతుంది అని వారు వాపోతున్నారు. అసలు ఈ రహదారి కి ఇరువైపుల ఉన్న ఇళ్లకు అనుమతులు ఉన్నాయా? అవి పంచాయతీ అనుమతుల లేక పార్టీ అండదండలా అనే అనుమానాలు కూడా కొందరు వ్యక్తం చేస్తున్నారు కావున సంబంధిత అధికారులు ఈ ప్రాంతం పై దృష్టి సారించి ఈ మార్గం ద్వారా కాలినడకన వెళ్ళే భక్తులకు ఇబ్బంది కలగకుండా చూడాలని భక్తులు కోరుతున్నారు.

పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ యువ నాయకుడు అభి వర్షిత్ రెడ్డి

విజేత రామసముద్రం : ప్రముఖ నాయకుడు పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి జన్మదిన సందర్భంగా అన్నమయ్య జిల్లా వైఎస్సార్సీపీ స్టూడెంట్ వింగ్ జనరల్ సెక్రటరీ అభి వర్షిత్ రెడ్డి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సుధీర్ రెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి చేరుకుని ప్రజలకు సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ అభి వర్షిత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలతో మరింత మమేకమై సేవా కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, అభిమానులు సైతం పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్లకు ప్రశంసా పత్రాల బహూకరణ

విజేత, నిజామాబాద్ ప్రతినిధి : వివిధ వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు చేరేలా సామాజిక మాధ్యమాల ద్వారా కృషి చేసిన సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్లను జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ప్రశంసా పత్రాలు బహూకరించి సత్కరించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం జరిగిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి వేడుకలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ భూపతి రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, నగర మేయర్ ఉమారాణి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ తదితరుల చేతుల మీదుగా సామాజిక మాధ్యమ కార్యకర్తలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, రోడ్డు భద్రతా చర్యల గురించి విశేషంగా కృషి చేసిన దృష్ట్యా సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్లను సత్కరించడం జరిగిందని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.